Reg No Reg 1955
GOLKONDA PATRIKA
HYDERABAD.D.

నంపుటి 9 : సంచిక 194
పేజీలు 4 : వెల 0 1 0
హైదరాబాద్ : మంగళవారం
24—7—1956

24.7.56

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

102116

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

నెహ్రూగౌరవార్థం-రా[illegible]

న్యూఢిల్లీ, జ[illegible]

విదేశ పర్యటన విజయవంతంగా ముగించి రాజధా[illegible] ప్రధానమంత్రి నెహ్రూకు నేడు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి [illegible] బాబు గౌరవవిందు జరిపారు. ఉపరాష్ట్రపతి, కాశ్మీర్ సర్దార్ రియాసత్, కాశ్మీర్ ప్రధాని, ఇందిరాగాంధి, ఛేజ్, సైన్యాధ్యక్షుడు వైమానిక దళాధిపతులు, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు జడ్జీలు [illegible] న్నత్యాధికారులు మొత్తం వందమంది యీవిందుకు విచ్చేశారు.

ముందంజకై ప్రపంచ ప్రజలు మనవైపు దృష్టి సారిస్తున్నారు

లోకమాన్యుడు

భారత విప్లవ జనకా!
బాల గంగాధర తిలకా!
జోహారు!
పూరించిన నీ శంఖారావం
ఊరూరా మార్మ్రోగిందీ
గణపతిపూజల సాగించిన నీ
సామ్యం రూపం తాల్చిందీ
కర్మయోగివై గీచిన గీతను
ధర్మ భారతం నడిచిందీ
స్వతంత్ర భారతదేశమ్మిదెనీ
ప్రతాపమే కీర్తిస్తుందీ
భారత విప్లవ జనకా!
బాల గంగాధర తిలకా
జోహారు!

—శ్రీ పైడిపాటి సుబ్బరామ శాస్త్రి

కార్యకర్తలకు సమస్యలైన నాయకులు

శ్రీ హయగ్రీవాచారి వర్గంవారి సమావేశం

వరంగల్, జులై 23

రానున్న [illegible] ఎన్నికల్లో కాంగ్రెసు [illegible] ఎవరిని నియమించాలనే విషయం [illegible] శ్రీ యం. [illegible] హయగ్రీవాచార్యులవర్గ గ్రామీణ కార్యకర్తల సమావేశం డా॥ జి-ఎస్ మూర్తి గారింట్లో గత వారంలో జరిగింది.

అత్యధికుర్వ మినహా అన్నివిధాల దూషణ భూషణలు కొనసాగినట్లు తెలుస్తున్నది. డిప్యూటీ మంత్రి శ్రీ రాజలింగం నగర మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారిగార్లు కాంగ్రెసుపట్ల ప్రజల్లో అభిమానం పెంపొందే విధంగా వ్యవహరించడం లేక పోయినారని ప్రజల్లో వీరిపట్ల ఏర్పడ్డ అసంతృప్తిని ఎన్నికలకోసం తొలగించాలంటే కార్యకర్తలకు తలపొగిరాంతోకాక రాగలదని వారి ముఖ్య కార్యకర్తలు కొందరు యీ సమావేశంలో విప్పుటకరచినట్లు తెలుస్తున్నది.

మొత్తంమీద ఆ నేత సమావేశం రాత్రి 9 నుండి ప్రారంభమయి అర్ధరాత్రి దాటేవరకు కొనసాగినా కార్యకర్తలకు నాయకులు నచ్చచెప్ప లేక పోయారని తెలుస్తున్నది. (పత్రి-వి)



మా యొక్క సమస్త ఆయుర్వేద ఔషధములు పేటెంటు మందులు, గంధములు- సికింద్రాబాద్ జనరల్ బజార్ యందు గల మా బ్రాంచిలో లభింపగలవు.

నైజాము రాష్ట్రమందు ఏజన్సీలను కోరువారు మాకు వ్రాసినచో తగుసౌకర్యములతో అట్టి ఏర్పాట్లు చేయగలము.

కర్తయోగి, అహింసా విప్లవవీరుడైన లోకమాన్యునికి మహోద్దేశభక్త్యంజలి

హైదరాబాద్ శాసనసభ జోహార్లు

హైదరాబాద్, జులై 23

నేడు ప్రారంభమైన హైదరాబాద్ శాసనసభా వర్షర్తు సమావేశం తిలక్ శతజయంత్యుత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి.డి. దేశపాండే, స్పీకర్ శ్రీ కె.ఎస్. వైద్యాల జోహార్ల అనంతరం రేపటికి వాయిదాపడింది.

ముఖ్యమంత్రి రామకృష్ణరావు గారి తమ ప్రసంగంలో భారతదేశమందు గొప్ప నాయకులకు కొదువ లేదని దురంత దాస్యదినాల్లో కూడా మన మాతృభూమిలో మహాపురుషులు జన్మించారనీ తిలక్ మహాశయుని ప్రాశస్త్యం మన దేశంలోనే కాక విదేశాల్లోకూడా పరిగణింపబడిందనీ అన్నారు. కొన్ని దేశాల్లో కీర్తిశేషులైన పూర్వ నాయకుల నీనాడు మెత్తిపోయడం జరుగుతున్నది. కాని భారతీయ నాయకులు సర్వదా స్తుతిపాత్రులేనని ఆయన అన్నారు. స్వరాజ్యం నాజన్మ హక్కు అన్నమంత్రాన్ని తిలక్ దేశస్థులకు ఉపదేశించారు. ఆయన తత్వవేత్త. ప్రవచనపు నడకలో కర్మయోగాభ్యాసానికి ఆయన గీతాభాష్యం ఉపయుక్తమయ్యే ఒక అద్భుతగ్రంథం. దేశాన్ని స్వాతంత్ర్య లక్ష్యంవైపు ప్రగమింపజేసిన మహాపురుషుల్లో తిలక్ ఒకరు అని ముఖ్యమంత్రి జోహార్లు అర్పించారు.

శ్రీ దేశపాండే ప్రసంగిస్తూ విప్లవవాదియైన తిలక్ మహాశయుడు దేశస్థులకు అన్నివిధాలా త్యాగానికి సంసిద్ధులై ఉండాలని ఉద్బోధించారనీ, ఆయన సందేశాన్ని అనుసరిస్తే ఇండియా పటిష్ఠం కావడమే కాక సామ్యవాద సమాజాన్ని స్థాపించగలదనీ అన్నారు.

స్పీకర్ శ్రీ వైద్య జోహార్లు సమర్పిస్తూ అరవిందఘోష్ తిలక్ మహాశయునిగూర్చి అన్న సూక్తులను జ్ఞప్తికి తెచ్చారు.

హైదరాబాద్‌లో

తిలక్ శత జయంతి వేడుకలు నేడిక్కడ ప్రారంభమైనవి. జాతీయ విద్యార్థిసంఘం (ఉస్మానియా విశ్వవిద్యాలయ యూనిటు) యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన సభలో ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపన్యసిస్తూ "తిలక్ మహాశయుడు నిజమైన భారతీయుడు. మహాపురుషుడు. గతాన్ని గురించి గర్వించి భవిష్యత్తునుగూర్చిన విశ్వాసంగల నాయకుడు. ధైర్యశాలి. జాతీయతకు పునాదివేసిన వ్యక్తి. అహింసా రాజకీయ విధానంద్వారా విప్లవ పోరాటాన్ని సాగించిన వీరుడు" అని అభివర్ణించారు. ఆయన పదవులకోసం వెంపర్లాడక నిస్వార్థంగా దేశసేవ చేసిన సాహసియనీ, విప్లవవాదియైనా హింసను నిరసించిన ఉత్తముడనీ ఆయన అన్నారు. ఆయన గొప్ప గణిత శాస్త్రజ్ఞుడు అంటూ డా॥ రాధాకృష్ణన్ యీ ఉదంతం వివరించారు: ఒకప్పుడు తిలక్‌ను ఒకరు స్వరాజ్యం వస్తే మీరు ప్రధాని అవుతారా అని ప్రశ్నించారట. అందుకాయన జవాబిస్తూ స్వరాజ్యమే వస్తే తాను రాజకీయాలు వదిలిపెట్టి గణిత శాస్త్రాధ్యయనం చేస్తానని ప్రస్తుత దేశ పరిస్థితులు, తన సుతప్పనిసరిగా రాజకీయాలు చేపట్టడానికి ప్రోద్బలపరిచాయనీ అన్నారట. ఆయన గొప్ప కర్మయోగి అని కూడా రాధాకృష్ణన్ ప్రస్తుతించారు.

నాగపూర్‌లో

నాగపూర్‌లో పదిదినాల తిలక్ శతతమ జయంత్యుత్సవాలు నేడు జమునా చెరువుపక్కన తిలక్ విగ్రహాన్ని మేయర్ శ్రీ ఆర్. పి. నముర్తు పుష్పమాలాలంకృతం కావించడంతో ప్రారంభమయ్యాయి. నగరమంతటా వివిధ పార్టీలవారు అనేక సభలు జరిపారు. విదర్భ సాహిత్య సంఘ సభలో గవర్నర్ డా॥ పట్టాభి సీతారామయ్యగారు ప్రసంగిస్తూ యిప్పటికిపందేళ్ళక్రితం దేశానికి స్వరాజ్యాన్ని సంపాదించడానికి కొకనుహోను భావుడు జన్మించిన శుభదినాన నమావేశమయ్యామన్నారు. 1857 నుండి నేటివరకు స్వాతంత్ర్య సమర ప్రధాన ఘట్టాలను వివరించే చిత్ర ప్రదర్శనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. మన స్వాతంత్ర్య సమరంలో విప్లవోద్యమం ఒక భాగం. అందువల్ల 1908 నాటి స్వాతంత్ర్య వీరులు సత్యాగ్రహాన్ని అనుసరించనందుకు విమర్శించరాదు అని గవర్నర్ అన్నారు.

పూనాలో

పూనాలో ప్రభాతఫేరీలు, ఊరేగింపులు జరిగాయి. నగరమధ్యంలో ఉన్న తిలక్ పాలరాతి విగ్రహానికి కార్పొరేషన్ తరఫున మున్సిపల్ కమిషనర్ ఎ.ఎస్. నాయక్ పుష్పమాలవేశారు. కేసరి పత్రిక ఎడిటర్ తిలక్ మనుమడునగు జె.ఎస్. తిలక్ కూడా పాల్గొన్నారు. ఇక్కడొక బహిరంగసభ జరిగింది. మున్సిపల్ కమిషనర్ స్వరాజ్యాన్ని సురాజ్యం కావించడమే నేటి మనధర్మమని ఉద్బోధించారు. సాయంత్రం జరిగిన మరో బహిరంగసభకు శ్రీ ఎం.ఎస్. ఆనే అధ్యక్షత వహించారు.

జి టూరు (పర్భణి - హై) లో పౌరులు నిధి ప్రోగు చేసి నేడు మార్కెట్ వద్ద ఒక తిలక్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

గుమస్తాల అభ్యర్థన

హైదరాబాద్, జులై 23

"బి" వార్డు గుమస్తాల సంఘం నిన్న సమావేశమై పాపులు మరియు ఎస్టాబ్లిషుమెంట్ చట్టఅమలులో లేబర్ కమీషనర్ మరింత శ్రద్ధవహించాలని కోరారు. పనివారలు యజమానులనిర్బంధంవలన ఆదివారాలలో కూడ పనిచేసేవద్దని పోవాలన్నారు.

12 చెరువులకు గండ్లు

ఖమ్మం జిల్లాలో అధిక వర్షాల ఫలితం

ఖమ్మం, జులై 23

ప్రస్తుతపు అధిక వర్షాలవల్ల ఖమ్మం జిల్లాలో 12 తటాకాలు కట్టలు తెగినాయి.

ఖమ్మంలోనే పదిఅంకుశాల 25 సెండ్ల వర్షం కురిసినట్లు రికార్డులవల్ల తెలుస్తున్నది.

అభినందనసభ

సికింద్రాబాద్, జులై 23

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ డాక్టర్ చెన్నారెడ్డిగారి అధ్యక్షతన నగర పురపాలక సంఘమునకు నూతనముగా ఎన్నుకొనబడిన మేయరు శ్రీ ముకుందదాసు మరియు డిప్యూటీమేయరు శ్రీ శిర్కాం సత్యనారాయణ గార్లకు స్వాగతాభినందనలను సమర్పించుటకు నగరములోని వివిధ ప్రజా సంస్థల పక్షమున 24వ తేదీ మంగళవారము సాయంకాలము గం॥ 6-45 లకు శ్రీగ్రేయిను బజారు ధర్మశాల (మోండా)లో సభజరుగును. ఈ సభలోనే తిలక్ జయంతి కూడా జరుపబడును.

హైదరాబాద్ రోడ్ ట్రాన్స్‌పోర్టు శాఖ ఉద్యోగుల యూనియన్ నేడు (24 వ తేదీ)నిరసనదినంగా పరిగణిస్తున్నది.

శాంతిసమైక్యతలతో యీబాధ్యతను మనంనిర్వహించాలనినెహ్రూ ఉద్బోధ

తిలక్, గాంధీజీలఅడుగుజాడల్లో నడవాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, జులై 23

"భారతదేశంమంటే విదేశాల్లో ఎంతో గౌరవ ప్రపత్తులున్నాయి. నేటి ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపుతూ గొప్పవిషయాలను మనదేశం సంఘటించగలదని యితరదేశాలవారు ఎదురుచూస్తున్నారు" అని భారతప్రధాని నెహ్రూ యీవేళ ఢిల్లీ పి. సి. సి. ఏర్పాటుచేసిన బహిరంగ సభలో తన విదేశ పర్యటను సమీక్షిస్తూ ప్రకటించారు.

ఈవేళ ఉదయం 10 గంటలకు నెహ్రూ ఢిల్లీ చేరుకున్న వెంటనే అటు ప్రభుత్వ వ్యవహారాల్లోనూ ఇటు కాంగ్రెస్ వ్యవహారాల్లోనూ జోరుబడి తన పని ప్రారంభించారు. సరిగా 11-30 లకు ఆయన తన మంత్రిత్వ శాఖ కార్యాలయానికి హాజరయ్యారు. ఈసాయంత్రం ఆయన పండితపంత్‌ను కలిసి 45 నిముషాల పాటు దేశ సమస్యలను చర్చించారు.

రాజధానికి చేరుకున్న తొమ్మిది గంటలలో తిలక్ జయంతిసందర్భంగా ఏర్పాటైన నేటిసభలో మాట్లాడుతూ ప్రధాననెహ్రూ ఇలా తెలిపారు:

"గత ఎనిమిదేండ్లలో ఇండియా కొంత సాధించింది, ఇది ప్రపంచ రాజ్యాలను ఆకర్షించింది. ఆరాజ్యాలన్నీ ఇండియానుండి ఎంతో కృషిని ఆకాంక్షిస్తున్నాయి. వాటి ఆశలను మనం వమ్ముచేయరాదు తదనుకూలంగా వ్యవహరించవలసిన గురుతర బాధ్యత మనపై ఉంది. గత నెల రోజుల పర్యటనలో నేను అనేక దేశాల్లో అనేక విషయాలను గమనించివచ్చాను. మనం ఇతరులనుండి నేర్చుకోవలసిందికూడా లేకపోలేదు. ప్రపంచం మననుండి కాంక్షిస్తున్న బాధ్యతల నిర్వహణకు మనం పూనుకోవాలంటే ఋజుమార్గంలో నడవాలి, లేదా కనీసం తప్పుదారుల్లోకి పోకుండా జాగ్రత్త పడాలి. అంతర్జాతీయ రంగంలో లోకమాన్య తిలక్, మహాత్మా గాంధీల బోధనలనుసరించి మనం ప్రవర్తిస్తున్నాం. అగ్రరాజ్యాలే యీ ప్రవర్తనను అభినందిస్తున్నాయి- ఆ నాయకుల బోధనల ప్రకారం సమైక్యంగా మనం ప్రగమిస్తే మనదేశ సమస్యలే కాదు ప్రపంచ రాజ్యాలు మనల్ని గూర్చి కోరుకుంటున్నట్లు అంతర్జాతీయ సమస్యల్నే మనం పరిష్కరించగలం."

లోక మాన్యునికి జోహార్లర్పిస్తూ ప్రధాననెహ్రూ ప్రప్రథమంగా స్వరాజ్యనినాదమిచ్చి స్వాతంత్ర్య సమరాన్ని తిలక్ ప్రోత్తేజపుంతట్టించిన మహానాయకుడన్నారు- హింసను బాంబులు చేయడాన్ని బ్రిటిషర్లను చంపడాన్ని తిలక్ వ్యతిరేకించారు- సమైక్యతతో కాంగ్రెసును బలపరిస్తేనే స్వాతంత్ర్యం లభిస్తుందని ఆయన ఉద్బోధించారు- ఈనాటి భారతదేశపు ప్రాతిపదికను నిర్మించినది ఆనాటి లోకమాన్యుడేనని ప్రధాని అన్నారు- ప్రజల ఇంగితమెరిగి పరైన నాయకత్వమిచ్చి ఉద్యమాన్ని విద్యుద్వేగంతో నడిపించిననాయకుడు తిలక్, ఆయన తర్వాత మహాత్ముడు ఉద్యమాన్ని నిర్వహించారు- మనం ప్రగమించి లక్ష్యంచేరుకున్నాం అని నెహ్రూ అన్నారు-

దేశస్థులంతా శాంతి సమైక్యతలను కాపాడి, తిలక్ గాంధీల బోధనల ప్రకారం నడుచుకోవలసిందిగా ప్రధాని అభ్యర్థించారు.

శ్రీ ఢేబర్ ప్రసంగిస్తూ తిలక్ కర్మయోగి అనీ ఆయన వాణి ప్రజావాణి అనీ స్వరాజ్యం నా జన్మహక్కని గర్జించిన తిలక్ మహాశయుని ప్రజలెన్నడూ విస్మరించ జాలరనీ అన్నారు. శ్రీ మన్నారాయణ మాట్లాడుతూ తిలక్ బోధనలు గీతా బోధనలే నన్నారు. కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ దేశముఖ్, ఎస్. వి. గాడ్గిల్‌లు కూడా ప్రసంగించారు.

ఉద్యోగులకేటాయింపు మీద అపీలులేదు

రాష్ట్రశాసనసభలో పలుప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాదు, జులై 23

మామూలుగా అయితే ప్రభుత్వోద్యోగి తనను ఏ ప్రాంతానికి కేటాయించినా అపీలు చేసుకొనే హక్కు ఉన్నదిగాని భారత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ప్రస్తుత రాష్ట్ర విభజన దృష్ట్యా జరిగే కేటాయింపులపై ఉద్యోగులు అపీలు చేసుకొనే అవకాశంలేదనీ వారు ప్రభుత్వోద్యోగులు కావున ఎక్కడికి కేటాయిస్తే అక్కడికి వెళ్ళవలసినదేననీ ముస్లిం ఉద్యోగుల్నికూడా తెలంగాణకు 60, మరాట్వాడాకు 25, కర్నాటకకు 15 నిష్పత్తిపై కేటాయించడం జరుగుతున్నదనీ అయా ఉద్యోగులకు ఆ పథకానికి నోటీసు యివ్వబడుతుందనీ నేడు రాష్ట్ర శాసనసభలో ఉద్యోగుల కేటాయింపును గురించి వేయబడిన అనేక ప్రశ్నలకుజవాబులిస్తూ ముఖ్యమంత్రి రామకృష్ణరావు గారు తెలియ జరిచారు.

సాంకేతికోద్యోగులు ప్రత్యేకోద్యోగులు మాత్రం స్థానాల అవసరాలనుబట్టి కేటాయింపబడ్డారు. జిల్లా, తహసీల్ కార్యాలయాలు యథాతథంగా అయా ప్రాంతాల ప్రభుత్వాలకు అధీనమౌతాయి. ఈ కేటాయింపులకు ప్రత్యేక నిబంధన లేమీ లేకపోయినప్పటికీ ఉద్యోగుల భాష, స్థితి, వయస్సు, ఉద్యోగస్థాయి మున్నగునవన్నీ దృష్టియందుంచుకోబడ్డాయని ముఖ్యమంత్రి అన్నారు-

కేటాయింపు జాబితాలను కోరిన సభ్యులకు జవాబిస్తూ ఆయన రాష్ట్రాలబిల్లు ఇంకా పార్లమెంటు ముందున్నదనీ ఈ కేటాయింపు ఏవద్దతిన జరగాలో పార్లమెంటు స్పష్టీకరించాలనీ తరువాత ప్రస్తుత చిత్తు జాబితాలను రాష్ట్రాలు తర్వాత కేంద్రం ఆమోదించాలనీ అన్నారు. గత ఏప్రిల్‌లో జరిగిన చీఫ్ సెక్రటరీల సమావేశంలో సరిహద్దు విభజనపైగాని ఆస్తి అప్పుల పంపిణీపైగాని ఏమీ నిర్ణయాలు గైకొనబడలేదని ఆయన తెలిపారు.

మరో ప్రశ్నకాయన సమాధానమిస్తూ ప్రభుత్వోద్యోగి అతని ఆదాయ విధానానికిమించి ఏవిధంగా ఆస్తి సంపాదించింది విచారించే అధికారాన్ని ప్రభుత్వోద్యోగుల కాండక్టరూల్స్‌లో యిమిడ్చినట్లు తెలిపారు.

రాష్ట్ర విభజన దృష్ట్యా మరాట్వాడాకు ప్రత్యేక యూనివర్సిటీ విషయం ప్రభుత్వం ఆలోచించలేదని మరాట్వాడాకు ప్రత్యేక అభివృద్ధి సంఘం ఏర్పాటవుతుందనీ ఆగస్టులో రాష్ట్ర అభివృద్ధిబోర్డు సమావేశమైనప్పుడు దాని ఏర్పాటు జరుగుతుందనీ ప్లానింగ్ అభివృద్ధి కమిటీలకు రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండానే నామినేషన్లు జరుగుతున్నాయనీ ఆయన మరికొందరి ప్రశ్నలకు జవాబుగా తెలిపారు.

ఆయన తెలిపిన ఇతర అంశాలు ఇవి:

గోదావరీ లోయ ప్రాజెక్టు రెండవభాగం రెండవ ప్రణాళికలో ప్లానింగ్ కమీషన్ చేర్చలేదు. అనుమతి పైననే నర్సేఖాన్ అతిథి భవనంపై ఆసఫ్‌జాహీ పతాకం ఎగురుతున్నది. రాష్ట్రానికి యీ యేడు 16 ఎస్-ఇ-ఎస్ బ్లాకులు మంజూరయ్యాయి, 16 పాత బ్లాకులు కమ్యూనిటీ ప్రాజెక్టులుగా మార్చబడుతున్నాయి.

రు. కోటినష్టంతో 'మృత నగర'మైన అంజార్

కచ్ ప్రాంతంలో భూకంపపు ఘోర ఫలితాలు

అహ్మదాబాద్, జులై 23

శనివారంనాడు ఘోరమైన భూకంపంవల్ల దాదాపు సర్వం నేలమట్టమైన అంజార్ నగరం నడిదప్పుడూ లేకుండా యుద్ధ సమయంలో బాంబులవల్ల నాశనమైన నగరంవలె ఒక మృత నగరంవలె - కాన్పిస్తున్నది. ప్రధానమైన యీ పారిశ్రామిక నగరంలో మూడు పాతిక నేల మట్టమైంది. నష్టం ఒకకోటి రూపాయలకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

నిన్న రాత్రివరకు ఒక్క అంజారులోనే 91 శవాలు బయటికి తీశారు. ఇంకెన్ని శవాలున్నాయో లెక్కకు అందడంలేదు. పోలీసు, మిలటరీదళాలు సహాయకార్యక్రమంలో పాల్గొంటున్నాయి. కచ్ కమీషనర్, ఇతర ప్రభుత్వ సలహాదార్లు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికి 225 మందిని ఆసుపత్రుల్లో చేర్చారు. మొత్తం 16 మంది గాయపడినట్లు రాజధానివార్త. 2200 ఇండ్లు, 400 పశువులుకూడా నాశనమయ్యాయి.

అంజార్‌కు చుట్టుపట్ల 40 మైళ్ళలోగా అనేక గ్రామాలు యీ భూకంపం తాకిడివల్ల చాలా నష్టపోయాయి. భుజ్‌లో 100 ఇండ్లు, దుధాయ్‌లో 200 ఇండ్లు కూలిపోయాయి. ప్రజలు చెట్లు పుట్టలుపట్టి జీవిస్తున్నారు. అనేక చారిత్రక స్థలాలు కూడా నాశనమైపోయాయి. భూకంపంవల్ల కొన్ని కుటుంబాలకు కుటుంబాలే నశించిన హృదయవిదారక దృశ్యాలుకూడా కానవస్తున్నాయి. 103 గురు మరణించారని 400 మంది గాయపడ్డారనీ కచ్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో తెలిపింది. కాని 130 మంది మరణించారని అనధికార వార్త. గుజరాత్ కామర్స్ ఛేంబర్ వారు వరద సహాయకార్థం ఇప్పటికి 10 వేల రూపాయలు భూకంప బాధితులకు విరాళంగా ఇస్తున్నారు.

బొంబాయి గ్రెయిన్ డీలర్లసంస్థవారు 5 వేలు ఇచ్చారు. ఒక ప్రత్యేక విమానంలో బొంబాయిను డిప్యూటీ కలెక్టరు సహాయకార్థం కృషికై కార్యకర్తలను పంపుతున్నారు కూడా-

భూకంపం వార్త చేరగానే దక్షిణ కమాండ్ జి.ఓ.సి. ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ కె-ఎస్- తిమ్మయ్య భూకంపం జరిగిన ప్రాంతానికి 20 సైనికులతో వెళ్ళి సహాయకార్యక్రమానికి ఆధ్వర్యం వహించారు- నేడాయిన బొంబాయికి తిరిగి వెళ్ళారు- సైనికులు మాత్రం మరో మూడురోజులుండవలసివస్తున్నది-

కేంద్ర హోంమంత్రిపండితపంత్ తన పాలనాధికారాన్ని వెల్లడిస్తూ భూకంప బాధితులకై సహాయం నిమిత్తం కచ్ కమిషనర్‌కు 25 వేలు మంజూరు చేశారు.

రష్యా విద్యార్థి ప్రతినిధి వర్గం

చైనానుండి తిరిగి వెళ్ళుతూ భారతదేశానికి రాక

కలకత్తా, జూలై 23

తమరైనా పర్యటనను పూర్తిచేసుకొని అయిదుగురు ఈ జి ప్షియన్ విద్యార్థుల ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చినది. దీనికి కైరో విశ్వవిద్యాలయ వ్యవసాయశాఖ ప్రొఫెసర్ డాక్టర్ హుసేన్ అస్మాలి నాయకత్వం వహించారు. భారత దేశములో వారం రోజులు ఈ ప్రతినిధివర్గం గడిపి స్వదేశానికి వెళ్ళగలదు.

పెప్సూ నేషనల్ ఫ్రంట్ రద్దు

సభ్యులకు కాంగ్రెస్‌లో చేరుటకై ఆదేశం

పాటియాలా, జూలై 23

పెప్సూలో మూడు సంవత్సరాల నుండి పనిచేస్తున్న నేషనల్ ఫ్రంట్ పార్టీ నిన్న సాయంత్రం రద్దుచేయబడినది. దీని సభ్యులంతా కాంగ్రెస్‌లో చేరుటకు ఆదేశింపబడినారు- కార్యవర్గ సమావేశానికి సర్దార్ కిర్పాసింగ్ రేరేవాలా అధ్యక్షత వహించారు. ఇతను ఈ ఫ్రంట్ స్థాపక అధ్యక్షుడు.

1953లో నేషనల్ ఫ్రంట్ స్థాపింపబడినది. అప్పటివరకు పెప్సూలో జనరల్ ఎన్నికలు జరగలేదు. గడచిన మూడు సంవత్సరాల నుండి ఈ సంస్థ ఎన్నికలు జరుపలేదు. ఈ ఫ్రంట్ రద్దుచేయబడటంతో 1943 లో పెప్సూ ఏర్పరచబడిన తర్వాత రాజకీయాలలోకి దిగిన శక్తులన్నీ కాంగ్రెసులో సంలీనం కావడం పూర్తి అయినది.

చేపలు పట్టడంలో ఆధునిక పద్ధతులు

సింగపూర్ జాలరులకు శిక్షణ

సింగపూర్, జూలై 23

42 జాలరి నిపుణులు సింగపూర్‌లోని జాలరులకు చేపలు పట్టడంలో అధునాతనమయిన పద్ధతుల బోధింపగలరు- ఈ క్రొత్త పద్ధతులలో ఎలక్ట్రిక్ పాల్ ఇవ్వడం టెలివిజన్ కెమెరాల వినియోగించడం ఉన్నాయి. జపాన్ పెద్దదగు చేపల విక్రయ సంస్థ ఓకిటోషిమా ఫిషరీస్ అధ్యక్షులు మేడమ్ టోషి టెరుయా నిన్న రాత్రి సింగపూరులో ఈ విషయాన్ని వెల్లడి చేసినది. ఈ సుత్స్య విక్రయ సంస్థ 27 సంస్థలకూటమి; దీనివల్ల రోజుకు 50 టన్నుల చేపలు పట్టబడుతుంటాయి. ఒకనెల రోజులు ఇక్కడఉండి సింగపూర్‌లోని జాలరులకు సముద్రమందు లోతు ప్రాంతాలకు వెళ్ళి చేపలపట్టడంలో ఆధునిక పద్ధతులందు శిక్షణ ఇస్తించగలనని తెలిపినది. మత్స్యపరిశ్రమను అభివృద్ధి పరచడమే తన లక్ష్యంగా వివరించినది.

కాలినడకన 11000 మైళ్ళ పర్యటన

హయిద్రాబాదు, జూలై 23

శ్రీ టి. రామన్ అనే ఒక దక్షిణ దేశ యువకుడు 11000 మైళ్ళ కాలినడక యాత్ర అనంతరం నేడిక్కడికి వచ్చారు. ఆయన కాశ్మీర్, పాకిస్థాన్‌లలో కూడ పర్యటించారు రామన్ యువకుడు స్వస్థాన మయిన ఉదకమండలంకు బయలుదేరి వెడుతారు. శ్రీ రామన్ తన పర్యటనానుభవాలపై ఒక పుస్తకం వ్రాస్తున్నారు.

దొంగతనం నేరానికి రిక్షావాలా అరెస్టు

హైద్రాబాద్, జూలై 22

సోడామిషన్ యొక్క కొన్ని భాగాలను దొంగిలించి అమ్ముకొని నందుకుగాను యానిక్ అలీ అనే రిక్షా డ్రైవరును అబిడ్‌రోడ్ పోలీసు అరెస్టు చేసింది.

ఇంతవరకు సోడామిషన్ యొక్క కొన్ని భాగాలు రు. 6,0 ల విలువగలవి పట్టుబడినవి.

సుముఖనం॥ ఆషాఢ బ॥ విదియ పూర్తి శ్రవణం. మ. 12-28 సా. వ. 4 55 మొ; 6-42 వరకు.

స్వయం సంపూర్ణము

నిజమునకు ఆత్మ చేయవలసిన పనులేవియు లేవు. అది స్వయం సంపూర్ణము. స్వభావము చేత ఆత్మ ఊర్ధ్వగామియే. కాని దేనికైనను క్రింద నొక బరువును కట్టినచో అది దాని నెట్లు క్రిందికి లాగునో ఆ విధముగనే ఈ శరీరమను బరువు ఆత్మను క్రిందికి లాగుచుండును.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1956 జూలై 24
మంగళవారము

నూతనరాష్ట్రాల బిల్లు

గడచినసారి లోకసభ సమావేశములో సెలెక్టు కమిటీకి పంపబడిన నూతనరాష్ట్రాల బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనానంతరము హోం మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ గారు తిరిగి లోకసభలో ప్రవేశపెట్టినారు. సెలెక్టు కమిటీవారి పరిశీలనానంతరము యీ బిల్లులో చెప్పదగిన ముఖ్యమైన మార్పులేమియును చేయబడినట్లు కనపడదు. కొన్ని స్వల్పమైన మార్పులు మాత్రము జరిగినవి. బీహారు, బెంగాలు సరిహద్దుల విషయములో పూర్వపు వివాదము అట్లే యున్నది. బొంబాయి నగరము విషయమై ప్రత్యేకమైనమార్పు యేమియును చేయబడలేదు. విదేశాలకు వెళ్ళుటకు ముందు పండిత్ నెహ్రూగారు తెలిపినట్లుగా అయిదు సంవత్సరాలలో యీ సమస్య పునః పరిశీలన గావించబడగలదని మాత్రము సూచించబడినది. ఇది మహారాష్ట్ర నాయకులను ఎంతవరకు సంతృప్తిపరచగలదో అనుమానాస్పదము. పంజాబులో ప్రాంతీయ మండలాల యేర్పాటు సూచనను సెలెక్టుకమిటీ ఆమోదించినది.

ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రవిషయములో చాలమట్టుకు అభిప్రాయభేదాలు సమన్వయపరచబడినట్లు తెలియుచున్నది. ఈ బిల్లు లోకసభలో చర్చింపబడుచున్న యీ సందర్భమున తెలంగాణ నాయకులైన శ్రీ కొండా వేంకటరంగారెడ్డి, శ్రీ జె. వి. నర్సింగరావు, డా॥ చెన్నారెడ్డిగార్లను మరియు ఆంధ్ర ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులను ఆహ్వానించి పరస్పరము సంప్రదించి, తత్ఫలితముగా చాలసమస్యలు హోం మంత్రిగారి సమక్షమున పరిష్కరించబడినట్లు వార్తలు తెలుపుచున్నవి. డాక్టర్ చెన్నారెడ్డి గారుగావించిన ఒక ప్రకటనను అనుసరించి రాష్ట్రముయొక్క పేరు, హైకోర్టు కేంద్రము, ముల్కీ నిబంధనలను ఆరుదు సంవత్సరాలవరకు పొడిగింపు ప్రాంతీయ మండలములయొక్క మరియు తెలంగాణమునకు కొంత కాలము ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెస్ ఆమోదము మీద అంగీకారాలు జరిగినట్లు తెలియుచున్నది. వీని ఆమోదమువలన తెలంగాణ ప్రజలకు అవసరమైన రక్షణలు లభించినవని స్పష్టము కాగలదు. ఇది చాల సంతోషప్రదము. ఈ ఒడంబడికలమీద ఈసారి ఆగస్టులో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదముద్ర వేయగలదని ఆంధ్ర ముఖ్యమంత్రిగారు ప్రకటించియున్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రముయొక్క యేర్పాటు ఫలితముగా ఉద్యోగాలలో రిట్రెంచిమెంట్లు యేమియును జరుగవనియు, అవి ఒకవేళ అనివార్యమైనచో 2:1 నిష్పత్తిలో జరుగగలవనియు డా॥ చెన్నారెడ్డిగారు తెలిపినారు. ఢిల్లీ ఒడంబడికల ఫలితముగా తెలంగాణ ప్రజలు కోరిన హామీలు మరియు రక్షణలు చాలమట్టుకు లభించి, తెలంగాణ రాష్ట్రము విడిగా నుండవలెనను కోరికయొక్క ఆదర్శము చాలమట్టుకు సిద్ధించినదని చెప్పవచ్చును. ఇందుకు తెలంగాణ నాయకులు అభినందనీయులు.

సెలెక్టు కమిటీ ప్రతిపాదనలో ఒక సంగతి ఆశ్చర్యము కలిగించుచున్నది. గడచిన సమావేశములలో ఆంధ్ర మరియు హైద్రాబాదు ప్రదేశ్ శాసనసభలో రేపు యేర్పడనున్న క్రొత్త తెలుగు రాష్ట్రానికి యెగువ శాసనసభ ఉండవలెనని తీర్మానించబడినది. అయినప్పటికిని సెలెక్టు కమిటీవారు యీ విషయమై ఎన్నికల తరువాత యేర్పడనున్న క్రొత్త రాష్ట్రముయొక్క శాసనసభ కోరినచో యెగువ శాసనసభ యేర్పాటు చేయవచ్చునని తెలిపినారు. శాసనసభలు రెండును యిదివరకే యీ విషయమై తీర్మానము గావించియుండగా తిరిగి మరొకసారి జనరల్ యెన్నికల తరువాత యేర్పడబోవు శాసనసభ సమ్మతిని యెందుకు కోరవలెనో తెలియకున్నది. మైసూరు మరియు మహారాష్ట్ర ప్రాంతాలకు నూతన రాష్ట్ర స్థాపనతోపాటు ఎగువ శాసనసభ యేర్పాటు ఆమోదించబడినది. కాని మధ్యప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు మాత్రము యెన్నికల తరువాత యేర్పడబోవు శాసనసభ ఆమోదము లభించినచో యెగువ శాసనసభ యేర్పడవచ్చునని సూచించుట సమంజసము కాజాలదు. ఇంతకు పూర్వము ఉభయ శాసనసభలు చేసిన తీర్మానము ప్రకారము నూతన తెలుగు రాష్ట్రముతోపాటు, ఎగువ శాసనసభ యేర్పాటుకూడ మైసూరు, మహారాష్ట్ర ప్రదేశ్‌ల యందువలె జరుగుట అవసరము. పార్లమెంటు చర్చల సందర్భమున సెలెక్టు కమిటీ చేసిన ప్రతిపాదనలలో యీ మార్పు చేయబడగలదని ఆశించుచున్నాము.

'ఆత్మహత్యా నిరోధకుడు'

స్టాక్‌హోం, జూలై 23

ఒక స్వీడిష్ క్లెర్జిమన్ తాను గత 6 నెలల్లో 200 మందిని ఆత్మహత్య నుండి తప్పించానని వెల్లడించాడు.

ఆదివారం ఒక వార్తాపత్రికలో "ఆత్మహత్యకుముందు హెల్పింగ్‌బర్గ్- 19730 కి ఫోన్ చెయ్యండి" అని ఒక ప్రకటన చేశాడు.

ఈప్రకటననుబట్టి ఇక్కడ స్కాండినేవియన్ లే కాక ప్రాంచివారు, జర్మన్లు, ఆస్ట్రేలియన్లుకూడా ఆక్లెర్జిమన్‌కు ఉత్తరాలువ్రాశారు.

క్రైస్తవము, ఏకాకిత్వం, నీరసస్థితి, ఆర్థిక కారణాలు, వైవాహిక సమస్యలు మున్నగునవి ఆత్మహత్యకు కారణాలుగా తనకుకన్పించాయంటూ ఆక్లెర్జిమన్ వారందరితో తాను వ్యక్తిగతంగానూ ఉత్తరాల ద్వారానూ చర్చించి వారినమస్యలు ప్రాణాలు తీసుకోవలసినంతటి గొప్పవి కావని నమ్మించినవారిని ఆత్మహత్యలనుండి తప్పించానని తెలిపారు.

.....

జల్పాయిగురిలో అధికవర్షాలు

న్యూఢిల్లీ, జూలై 23

1956 జూలై 20వ తేదీ ఉదయం వరకూ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలోని వర్షపాతాన్ని గురించి కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థ యీ క్రిందిప్రకటన చేసింది:-

పశ్చిమ బెంగాలులోని జల్పాయిగురిలో పడుదుక్కులవర్షం కురిసింది. బీహారులోని ఫోర్బెస్‌గంజ్‌లో గం 1/4 దుక్కులు వర్షంపడింది- మీరట్‌లో ఆరుదుక్కులు, హైద్రాబాదురాష్ట్రంలోని మహబూబ్‌నగర్ బీదర్‌లలో 8 దుక్కులువర్షంపడింది-

నేహెల్ రష్యా దౌత్యసంబంధాలు

డా॥ కె.వి. సింగ్ వ్యతిరేకత

భాట్నాండు, జూలై 23

కమ్యూనిస్టుచైనాలో నాలుగుసంవత్సరాలపాటు రాజకీయ అజ్ఞాతవాసాన్నిగడిపిన డాక్టర్ కె-వి- సింగ్ నేపాల్ సోవియట్ యూనియన్‌తో దౌత్యసంబంధాల ఏర్పరచుకొనడాన్ని వ్యతిరేకించారు- అన్నిదేశాలతో స్నేహసంబంధాల కలిగిఉండటం చాలామంచివిషయమైనా నేపాల్ లాంటి చిన్నదేశాలు రష్యాతో దౌత్యసంబంధాల ఏర్పరచుకొనడం అంతగా ఆహ్వానింపదగినది కాదని అన్నారు వీరు. ఇంకా రాజకీయస్థితి మితనేపాల్‌కు చేకూరలేదని ఇక్కడి కమ్యూనిస్టుశక్తులు ఇందువల్ల బలపడగలవని అభిప్రాయపడినారు- ఎట్టివరిస్థితులల్లోను రష్యా చైనాదేశాలతో నేపాల్ దౌత్యసంబంధాలఏర్పరచుకొనడం అభిలషణీయంకాదుఅని అన్నారు శ్రీ సింగ్.

నేపాల్‌లో 4వ బౌద్ధ మహాసభ

ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా ముఖ్యమంత్రి ఎన్నిక

భాట్నాండు, జూలై 23

నేపాల్‌లో జరుగనున్న 4వ ప్రపంచ బౌద్ధమహాసభకు ముఖ్యమంత్రి శ్రీ టంకాప్రసాద్ ఆచార్య ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా ఉంటారని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది. ఆహ్వానసంఘంలోనే విదేశాంగమంత్రి ఘోష్, మాజీప్రధాని ఎం-పి- కోయిరాలాకూడ ఉంటారు-

నవంబరు 7వ తేదీన భాట్నాండులో ఈమహాసభకు గాజా మహేంద్ర ప్రారంభోత్సవంచేస్తారు. నవంబరు 13వ తేదీన లుంబినిలో అది ముగించబడుతుంది. 40 దేశాల ప్రతినిధులు యిందు పాల్గొంటారు- 7 దేశాలనుండి 100 మంది ప్రత్యేక ప్రతినిధులువచ్చి పాల్గొంటారు. ఇండియా, బర్మా, సింహళం, చైనా టిబెట్, తాయిలాండ్, కాంబోడియాదేశాల ప్రభుత్వాధినేతలు ఆ సమావేశంలో పాల్గొంటారు.

సోవియట్ ఉపాధ్యక్షుడు మికోయాన్

బెల్‌గ్రేడ్, జూలై23

సోవియట్ తొలి ఉపాధ్యక్షుడు అనాస్టాస్ మికోయాన్ నిన్నటిదినం బ్రియానికి రెండు రోజులకై వచ్చారు- మికోయాన్ యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో అతిథిగా ఉన్నారు. వీరికి గతరాత్రి విందు ఇవ్వబడినది. ఇరు యుగోస్లావియాలోని సోవియట్ రాయబారి, యుగోస్లావియా ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

బెదిరింపులద్వారాగాక వాస్తవ పంథాలో అభ్యర్థనలుచేయండి

కార్మికులకు మంత్రి డా॥ మేల్కోటే విజ్ఞప్తి

హైద్రాబాద్, జూలై 23

రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మరియు కార్మికశాఖల మంత్రి డా॥ జి-ఎస్ మేల్కోటే నిన్న సాయంత్రం బూరుగుమహాదేవ్ హాలులో అఖిల భారత టెక్నికల్ ఇంజనీరింగ్ పని వారలసంఘం (3వ తరగతి) ద్వితీయ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ కార్మికులు తమఅభ్యర్థనల్ని సరియైన విధంగా వివరించాలనీ, బెదిరింపు విధానాలకు దిగరాదనీ విజ్ఞప్తి చేశారు. మేనేజిమెంటుకు, పనివారలకు పరస్పర సుహృద్భావ సంబంధాలు ఉండాలని ఆయనన్నారు-

మీ న్యాయమైన అభ్యర్థనలు నెరవేర్చబడడానికై ఆరోగ్యకరమైన విధంగా మేనేజిమెంటుపై ఒత్తిడితేవచ్చు" అని ఆయనన్నారు.

దేశబలం జాతీయ సంపదపై ఆధారపడి ఉంటుందనీ, అన్నిరంగాలలోనూ ఉత్పత్తిని పెంపొందించడం ద్వారానే అది సాధ్యమనీ ఆయనన్నారు. ఈసందర్భంలో ఆయన జర్నల్ కార్మికులకి జోహార్లుఅర్పించారు. గతసంవత్సరం జర్నల్ కార్మికుడు రోజుకు 12,13 గంటల పాటు పనిచేసి దేశపునర్నిర్మాణానికి దోహదంచేశాడు-

తంతి, తపాలాశాఖ పనివారల విషయాన్ని ప్రస్తావించి వారు ప్రభుత్వఅంగాలని డా॥మేల్కోటే అన్నారు. ఒకేశరీరంలోని వివిధ అంగాలమధ్య వివాదంఅనే ప్రశ్నే రాదు- తమఅభ్యర్థనల్ని తెలియజేయవద్దని కాను చెప్పడంలేదనీ, అయితే వారు కార్యతగల పౌరులుగానే అలా చేయవలసి ఉంటుందనీ ఆయనన్నారు. ప్రభుత్వ ఆర్థికపరిస్థితిని గమనించాలన్నారు-

శ్రీ వై- శివరాంశాస్త్రి తన అధ్యక్షోపన్యాసంలో అన్నిదశలలోనూ పరిపాలకులతోగల సుహృద్భావసంబంధాల్ని ప్రస్తావించి కార్మికాధికారులు చూపిన సుహృద్భావానికి జోహార్లు అర్పించారు.

తంతి, తపాలాశాఖలోని మాజీ ప్రభుత్వోద్యోగుల సమస్యనుప్రస్తావించి అది చాలవరకు పరిష్కరించబడిందనీ, అదనపు పనివారలు చాలమంది చేర్చుకోబడినారనీ ఆయనన్నారు.

ప్రతిదశలోనూ పరిపాలకులతో పాటు కార్మికసంఘం అధికారాన్ని పంచుకోవాలని శ్రీ శాస్త్రిఅన్నారు ఒకపనివాడు పరిపాలనా యంత్రాంగంలోని ఒకభాగం. అతడు ట్రేడ్ యూనియన్‌కు కీలకంకూడా. ఒక కార్యాలయానికి సూపరింటెండెంట్ అయినా అతడు ఒక కార్మికసంఘానికి కార్యదర్శిగా ఉండవచ్చును- ఒకేమనిషిలోని పరిపాలనా కార్మిక వ్యవస్థలమధ్య సహకారాన్ని సాధించడంతోనే విజయంఆధారపడిఉంది-

సికింద్రాబాద్ మేయర్ శ్రీ ముకుందదాస్ మలానీ ఈసమావేశంలో ప్రసంగిస్తూ నగరంలో తంతి, తపాలాసౌకర్యాల్ని పెంపొందించాలన్నారు- టెలిఫోన్ కాల్‌రేట్లు తగ్గించబడాలనీ, అధమం కాల్‌కు ఒకఅణాఅయినా తగ్గింపుజరగాలనీ అన్నారు.

తంతి తపాలాశాఖ డైరెక్టరు శ్రీ డి-ఎన్- రామచందానీ ఈసమావేశంలో ప్రసంగిస్తూ తంతి, తపాలాశాఖ పనివారలకు వసతి కల్పించడానికి డిపార్టుమెంటు చర్యల్ని గైకొంటుందన్నారు-

కార్యదర్శి శ్రీ జి.కె. రామమూర్తి వార్షిక నివేదికను చదివారు.

రాజధానికి ప్రధాని నెహ్రూ ఆగమనం

పాలం విమానాశ్రయంలో ఘన స్వాగతం

న్యూఢిల్లీ, జూలై 23

నలుగు వారాల విదేశ పర్యటనను ముగించుకొని 'రాజ హంస' విమానంలో రాజధానీ నగరానికి తిరిగి వచ్చిన ప్రధాని నెహ్రూకు పాలం విమానాశ్రయంలో నేటి ఉదయం ఘన స్వాగత మివ్వబడింది.

శ్రీనెహ్రూ విమానంనుండి క్రిందికిదిగగానే రాష్ట్రపతి డా॥రాజేంద్ర ప్రసాదు ముందుగా ఆయనను ఆలింగనం చేసుకొన్నారు. ఆ తరువాత మాలానా ఆజాదు, పండిటు పంత్, యు. ఎన్. ఢేబర్, బక్షీ గులాం మహ్మదు ఆయనకు స్వాగతమిచ్చారు.

ప్రధానమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్, రాఘవన్ పిళ్ళై, శ్రీమతి ఇందిరా గాంధీ, ఆమె కుమారులు ఉన్నారు.

విమానాశ్రయంలో శ్రీ నెహ్రూ విలేఖరులతో ముచ్చటిస్తూ ఒకమూసంలో జులక్రితం మీనుండి సెలవుతీసుకొని వెళ్ళాను. అప్పటినుండి ఎన్నో విషయాలను విన్నాను. చూశాను. మాటిని గురించి తరువాత మీతో ముచ్చటిస్తాను. తిరిగి స్వదేశానికి రావడం సంతోషప్రదంగా ఉంది" అన్నారు.

బ్రిటిష్ రాణి వచ్చే శీతాకాలములో ఇండియాకు రానున్నదా? అని ప్రశ్నించగా "ఆ విషయం నాకు తెలియదు" అని ఆయన అన్నారు.

విమానం ఉదయం 9-55 గంటలకు విమానాశ్రయంచేరగానే అక్కడ చేరిన 5000మంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు. మంత్రులు, పార్లమెంటుసభ్యులు, ఉన్నతాధికారులు, విదేశీ రాయబారులు కూడ విమానాశ్రయానికి వచ్చారు- "లోకసభలోను కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్, ఉప నాయకుడు ప్రొ॥ హీరేన్ ముఖర్జీ శ్రీ నెహ్రూకు ఎర్రటి గులాబీ పూలగుత్తిని బహూకరించారు.

రాయబారులు, ఇతర ప్రముఖులతో కరచాలనం జేసిన తరువాత ప్రధానినెహ్రూ ప్రజల హర్షధ్వానాలకు బదులు చెబుతూ కొంతసేపు నడిచారు. మంత్రులు ఎం. పి. లు ఆయనకు పూలమాలలు వేశారు. ఒక చిరుబాలిక ఆయన నుదుట కుంకుమ పెట్టింది.

శ్రీనెహ్రూ చిరునగవులో ఉత్సాహంగా ఉన్నారు. కొందరు ప్రజలతోకూడ కరచాలనం చేశారు.

ఆతరువాత ప్రధాని, రాష్ట్రపతి ఒకకారులో యింటికి బయలుదేరారు. దారిపొడుగునా నిలబడిఉన్న ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

భాషావిషయక మైనారిటీ ఉద్యోగుల కేటాయింపు

హైద్రాబాద్, జూలై 23

నేటినుండి ప్రారంభమైనహైద్రాబాద్ శాసనసభసమావేశం భాషావిషయిక మైనారిటీలను నారిష్టం లేకుండా ఏప్రాంతాలకూ కేటాయించరాదని శ్రీ సయ్యద్ హుసేన్ (స్వ) ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించినది.

మత పక్షాల కార్యకలాపాలు

దేశప్రయోజనాలకు భంగం కల్గించినవని శ్రీ ఢేబర్

బర్నాల, జూలై 23

కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ యు-ఎన్- ఢేబర్ నిన్న యిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ జనసంఘం, కమ్యూనిస్టు, అకాలీకార్యకలాపాలు అంతర్గత శాంతికి భంగం కల్గించి, దేశప్రయోజనాలకు నష్టాన్ని కల్గిస్తున్నవని విమర్శించారు.

శ్రీ ఢేబర్ మాస్టర్ తారాసింగ్ ప్రసంగాలను ప్రస్తావించి ఆయన శ్రీ జ్ఞానసింగ్ రేరేవాలాను కాంగ్రెసులో చేరకుండా చేయడానికై ఎన్నోకుయత్నాలకు పూనుకొన్నట్లు పేర్కొన్నారు- కాంగ్రెసులో ఎవరైనా ఎప్పుడైనా చేరవచ్చునని శ్రీ ఢేబర్ అన్నారు.

దారిద్ర్యం, నిరుద్యోగంలోనున్న వారిని మోసపుచ్చడానికే మోర్చాలు ఏర్పాటు చేయబడుతున్నవని ఆయన విమర్శించారు- ప్రజలంతా ఐక్యంగా ఉండి దేశాభ్యున్నతికి తోడ్పడాలని ఆయనన్నారు.

వంట చెరుకుధర పెరుగుదల

బీదప్రజల ఇబ్బందులు అధికమైనాయని

బి. వెంకటస్వామి

హైద్రాబాదు, జూలై 23

జాతీయ గుడిసెలవారి సంఘ ప్రధాన కార్యదర్శి బి. వెంకటస్వామిగారిలా తెలుపుతున్నారు. రోజురోజుకూ వంటచెరుకు ధర హెచ్చిపోతుండటం వల్ల బీదప్రజల ఇబ్బందులు అధిక మవుతున్నవి- వంటచెరుకుధర ఈ విధంగా పెరిగిపోతుండటానికి గల కారణాన్ని విచారిస్తే వాగెన్లసమస్య సరిగా లేకపోవడమేనని తెలిసిన. ప్రజలకు అవసరమయిన వంట చెరుకు ఫరాకు గాక రైల్వే స్టేషన్‌లలో స్టాక్‌వర్తకులపట్ల ఎక్కువ అపక్షపాతం కనబరచిన వారికే వాగన్ల అలాట్ చేస్తున్నారు- ఒకవేళ వంటచెరుకు ఏవైనా వాగెన్లను అలాట్ చేయబడినా అవి ఆ స్టేషన్ నుండి సుదూర స్థానాలకు త్వరగా కదలడం అనుమానం. ఇట్టి ఉదాహరణలు చాలా ఇవ్వవచ్చును-

ప్రపంచ యువజన సేవాసభ

బొంబాయి, జూలై 23

మైసూర్‌లో జూలై 25 నుండి ఆగస్టు 3వ తేదీవరకు జరుగనున్న ప్రపంచ యువజన సేవాసంస్థ సర్వసభ్యసమావేశానికైయోగ్యులు బ్రిటన్‌లనుండి 19మంది విద్యార్థులు, ప్రొఫెసర్లు నిన్న సాయంత్రం బొంబాయికి వచ్చారు- మైసూర్‌కు వీరు నేడు వెళ్ళుతున్నారు. ఈ మైసూర్ సమావేశంలో 35 మంది దేశాల ప్రతినిధులు పాల్గొనగలరు. విశ్వవిద్యాలయ జీవితం, విద్యావిధానం మొదలగు పరస్పర సంబంధమైన సమస్యలు ఇందు చర్చింపబడగలవు.

జాతీయ పతాక గౌరవం

కాపాడబడగలదని

మద్రాస్ ముఖ్యమంత్రి

కోర్టలాం, జూలై 23

జాతీయ పతాకానికి ఎట్టి అగౌరవాన్ని జరుగడం తాము సహించబోమని మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజనాడార్ నిన్నఇక్కడఅన్నారు. ద్రవిడ కజగం నాయకుడు ఇ. వి. రామస్వామి నాయకర్ హిందీని ప్రవేశపెట్టడానికి ఆక్షేపణ నూచకంగా జాతీయ పతాకాన్ని ఆగస్టు 1వ తేదీన తగులబెట్ట సంకల్పించిన అతను తప్పక జైలుకు పంపించబడగలడని అన్నారు వీరు.

శ్రీ కామరాజ్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇ. వి. రామస్వామి నాయకర్ ఇట్టినిర్ణయాన్ని తీసుకున్న విషయం తమకు ఇంతవరకు తెలియదని అన్నారు.

కరాచికి మహమ్మదలీ రాక

ప్రపంచ వ్యవహారాలపై తాను వ్యాఖ్యానించేదేమీ లేదని తెలిపిన

కరాచి, జూలై 23

పాకిస్థాన్ ప్రధాని మహమ్మదలీ పెక్కు విరోధాదేశాల పర్యటించి నిన్న మధ్యాహ్నం స్వదేశానికి చేరుకున్నారు.

చౌదరి తమపర్యటనలో పెక్కు దేశాల ప్రధానమంత్రులను విదేశాంగ మంత్రులను, తదితరులను కలిసినటుల పత్రికాప్రతినిధులకు తెలిపారు. తాము కలుసుకొన్న ప్రతిఒక్కరూ పాకిస్థాన్ సమస్యలను ముఖ్యంగా కాశ్మీర్ సమస్యను బాగా ఎరిగిఉన్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యవహారాలగూర్చి ఏమైనా చెప్పమనికోరగా తాను క్రొత్తగా చెప్పవలసినది ఏమీలేదన్నారు.

ఢిల్లీకి వెయ్యిమంది సత్యాగ్రహులు

బొంబాయి నగరాన్ని మహారాష్ట్రలో చేర్చాలని

బొంబాయి, జూలై 23

భారత ప్రభుత్వం మహారాష్ట్రం నుండి బొంబాయిని వేరుచేస్తున్నందుకు నిరసనగా ఢిల్లీలో పార్లమెంటు భవనం ముందు ఈ నెల 27వ తేదీన సత్యాగ్రహం చేయబడుగాను సంయుక్త మహారాష్ట్రవాదులు వెయ్యిమంది ఇక్కడినుండివెళ్ళుతున్నారు. వీరు ఢిల్లీకి మంగళవారంనాడు బయలు దేరగలరు. ఇందు ముఖ్యులు డాక్టర్ టి-ఆర్- నార్వానే ఎస్-ఎం- జోషి, మధుదండావతె, ప్రొఫెసర్ ఘర్‌ఫుడే, నాథిర్ బాయాబా.

ఆగస్టు 9న యూత్ డే

అఖిలభారత యూత్ కన్వెన్షన్ పిలుపు

హైద్రాబాద్, జులై 23

అఖిలభారత యూత్ కన్వెన్షన్ పిలుపును అనుసరించి ఆగస్టు 9వ తేదీన భారత దేశమంతటా యూత్ కాంగ్రెసు దినము జరుపబడగలదు. నిన్న సాయంత్రం గాంధీభవనంలో జరిగిన ప్రదేశ్ యూత్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో ఇక్కడ గూడా ఈ యూత్ డేను జరుపుటకు అందుకై తగు ఏర్పాట్లు చేయుటకు నిర్ణయించ బడినది. ఈ ఉత్సవము నందు పాల్గొనుటకై లాల్‌బహద్దర్ శాస్త్రి ఎస్. కె. పాటిల్, శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానించ బడినారు.

బాద్‌షాఖాన్ విచారణ

పదిహీనవ తేదీకి వాయిదా

లాహోర్, జులై 23

రెడ్‌షర్టుదళ్ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ విచారణ ఈ సోమవారము జరుగవలసి ఉండెను. పశ్చిమ పాకిస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి అస్వస్థతగా ఉండుట వల్ల ఈ కేసు ఆగస్టు 15వ తేదీకి వాయిదా వేయబడినది.

పాకిస్థాన్ ప్రజలలో విచ్ఛిన్నతలను కలుగచేస్తున్నాడనే ఆరోపణపై కొన్ని వారాలక్రితం బాద్‌షాఖాన్ అరెస్టుచేయబడిన సంగతి పాఠకులు ఎరుగుదురు.

ఆంధ్ర, తెలంగాణా పి. ఎస్. పి. కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు

హైద్రాబాదు, జులై 23

మొన్న, నిన్న నగరంలో జరిగిన ఆంధ్ర, తెలంగాణ పి. ఎస్. పి. సమావేశములో పాల్గొన్న ముఖ్యులు ఆంధ్రనుండి ఎన్.వి.ఎల్. నరసింహారావు ఆంధ్ర పి.ఎస్.పి. కైర్మెన్, కె.ఎస్. తిలక్ ఎం.పి., వి. ఎల్. సుందర్‌రావు, కె.ఎస్. శాస్త్రి ఎల్. శ్రీరామ్‌ప్రసాద్, ఎన్. వెంకటరావు తెనాలి మునిసిపాలిటీ చైర్మెన్, ఎల్. లక్ష్మీనారాయణ, హైద్రాబాదు జైలునుండి ఈ సమావేశంలో ఎన్.వి.గిరి, కె. సోమయాజులు, రాజకుల్లు, ఎం. ఎల్. ఎ., డాక్టర్ ఉపేంద్రం.

హైద్రాబాదు పి.ఎస్.పి. అధ్యక్షులు కె.వి. నరసింహారావు డాక్టర్ లోహియా సోషలిస్టుపార్టీని ఏర్పరచడంవల్ల ఈ పార్టీపై ఎట్టి ప్రభావం పడలేదని హైద్రాబాదు పి. ఎస్. పి. యథా ప్రకారంగానే ఉన్నదని అన్నారు. మహబూబ్‌నగర్, ఆదిలాబాదు, ఖమ్మం, కరీంనగర్‌లలో పి. ఎస్. పి. బలంగా ఉన్నదని వీరు నూచించారు. ఆంధ్ర పి. ఎస్. పి. కార్యదర్శి జి.సి. కొండయ్య సోషలిస్టుపార్టీ ఏర్పరచబడినా ఆంధ్రలోని శ్రీకాకుళంలో పి.ఎస్.పి.లో చీలికలు బయలుదేరలేదని నుడివారు. తెనాలి మునిసిపల్ ఎన్నికలలోను, గ్రామపంచాయతి ఎన్నికలలోను పి.ఎస్.పి. పాల్గొని తగుస్థానాలగెలుచుకొన్నది. సోషలిస్టుపార్టీ ఈఎన్నికలలో నిలబడలేదు. పి.ఎస్.పి. క్రమంగా బలపడుతున్నదని 6 వేల సభ్యులు దీనికి తమ ప్రాంతంలో చేర్పించడం ఏమంత కష్టమైన పనికాదని అన్నారు.

అమెరికాలో పరిశ్రమలు

భారతీయ ఇంజనీరు వివరణ

మైసూరు, జులై 23

"సాయశక్తులా కృషిచేయడమే అమెరికా పరిశ్రమల ఏకైక లక్షణం" అన్నారు. అమెరికాలో బ్రహ్మాండమైన ఇంజనీరింగు సంస్థ అయిన కుల్జియన్ కార్పొరేషన్‌లో పనిచేసి ఇటీవలనే తిరిగి వచ్చిన అశ్వత్థ ముడగిరి. అశ్వత్థ స్వతంత్రంగా ఇంజనీరింగు సలహాదారుగా పనిచేస్తున్నారు. అమెరికాలో కార్మికులు, యజమానుల మధ్య సంబంధాలను కూడా అశ్వత్థ మెచ్చుకున్నారు. ఈ సంబంధాలు స్వేచ్ఛగా కలుగుగోలుతనంగా వున్నాయని వర్ణించారు.

అశ్వత్థ ఇలా వివరించారు: "యజమానిది ఏమైనా తప్పుఅయితే ప్రతివారూ ఆయనను విమర్శిస్తారు. తగిన కారణం వుండి ఎవరైనా విమర్శిస్తే అటువంటి విమర్శలకు యజమాని సంతోషిస్తారు. కంపెనీ శ్రేయస్సు దృష్ట్యా అది మంచిదేనని ఆయన సాధారణంగా భావిస్తారు".

బామోదర్ వాలీ కార్పొరేషన్‌కు చెందిన బొఖారో విద్యుదుత్పత్తి కేంద్రస్థాపనకు బాధ్యత వహించిందికుల్జియన్ కార్పొరేషన్. ఫిలడెల్ఫియా నగరంలోని ఈసంస్థలో అశ్వత్థ పనిచేశారు. ఆయన ఈ కంపెనీలో 1952 లో ప్రవేశించి, ఒక సంవత్సరానికి పైగా పనిచేశారు. పారిశ్రామిక యంత్రశాగారాలను పరిస్థితి పరచడం ఆయన చేసిన పని. ఈ పనిమీద ఆయన మిస్సోరికి వెళ్ళి అక్కడ కోమిస్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో తోడ్పడ్డారు. దక్షిణ అమెరికాకు వెళ్ళి అక్కడ ఐదు కేంద్రాలను ఏర్పాటుచేశారు; డియర్ బోర్న్‌కు (మిషిగన్) వెళ్ళి ఫోర్డు మోటారు కంపెనికి నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి తోడ్పడ్డారు ఇంకా అమెరికా నౌకాశాఖవారికి, అమెరికా సైనిక శాఖవారికి పనులు చేపిపెట్టడం మొదలైన వాటికి కూడా ఆయన నియోగించబడ్డారు.

అశ్వత్థ కార్య స్వస్థలం మిన్నెసోటా ఇండియాలో జన్మలిజాతి వృత్తిని స్వీకరించాలని ఆమె ఎదురు చూస్తున్నది- ఆమె ఇంతకు పూర్వం "ఆర్డ్‌మోర్ క్రానికల్" అనే చిన్న స్థానిక దినపత్రికలోను, ఒక అడ్వర్టయిజింగ్ కంపెనీలోను పనిచేసింది- ఆమె భర్త అనేక ఇంజనీరింగు కంపెనీలు తమ సమస్యలను పరిష్కరించుకునేటందుకు తోడ్పడుతూ, స్వయముగా తన చేతికి నూతన నిర్మాణాల ప్రతిపాదికలను తయారుచేస్తూ వుంటే ఆమె పిల్లలకు పద్యాలు, కథలు వ్రాస్తూ వుంటుంది- ఇటువంటి రచనల విషయంలో అమెరికాలో ఆమె ఇప్పటికే పేరు ప్రఖ్యాతి సంపాదించింది-

రాష్ట్ర సైకిలింగ్ నవ వార్షిక పోటీలు

హైద్రాబాద్, జులై 23

రాష్ట్ర సైకిలింగ్ ఛాంపియన్‌షిప్ నవ వార్షిక పోటీలు పురుషులు పిల్లలు మరియు స్త్రీలకొరకు ఆగస్టు నవ తేదీన జరుపబడుతవి. సికింద్రాబాదు నుండి ఆలిన్‌రోడ్ మీదుగా చార్‌మినార్ వరకు సైకిల్ తొక్కడము ఉండగలదు.

సైకిలింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. ఎమ్ జీలానీ ప్రజలు సహకరించాలని యీ పోటీని జయప్రదంచేయాలని కోరారు. సికింద్రాబాదులో ఉదయం 9-45 నిముషాలకు పోటీదారులు బయలు దేరుతారు- గాంధీ ప్రతిమ, జేమ్స్‌స్ట్రీట్, టాంక్‌బండ్, లక్డీకాపూల్, స్టేట్ బ్యాంక్, ఆబిడ్స్, మోజంజాహి మార్కెట్, సిద్ధిఅంబర్ బజార్, అజ్జల్‌వంజ్, కోఠీ పూల్ మీదుగా చార్‌మినార్ చేరుకోవలసి ఉంటుంది.

ఇసామియా బజారులోని మరాఠీ గ్రంథ సంగ్రహాలయములో 23వ తేదీ సాయంత్రం 6 గంటలకు మరట్వాడా సాహిత్య పరిషత్తు నగర కమిటీ ఆధ్వర్యంలో లోక మాన్య బాలగంగాధర తిలక్ నూరవ జన్మదిన సందర్భమున ఒక సభ జరుపబడింది. దీనికి హైకోర్టు న్యాయమంత్రి దిగంబర్‌రావు బిందూ అధ్యక్షత వహించారు.

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలోనూడా ఇదే రోజు సాయంత్రం అయిదు గంటలకు ఇట్టి సమావేశం జరిగింది.

భద్రతా సమితిలో కాశ్మీర్ సమస్య

లేవదీయడానికి పాకిస్థాన్ ప్రయత్నం

కరాచీ, జులై 23

కాశ్మీర్ సమస్యను భద్రతాసమితికి నివేదించడానికి కాను గత కొన్నివెల్లు పరిశీలనమంత్రుల సమావేశంలోనూ, ఆ తరువాత ఐరోపా పర్యటనలోనూ ప్రయత్నించినట్లు పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ హమీదుల్ హక్ చౌదరి నేడిక్కడ విలేఖరులకు తెలిపారు.

మధ్యప్రాచ్యం, దూరప్రాచ్యములోని ఏ యితర సమస్యకు వలెనే కాశ్మీర్ సమస్య కూడ ముఖ్యమైనదని శ్రీ చౌదరి అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కరించబడకుండా శాంతి స్థాపన జరగదని ఆయన అన్నారు.

భాక్రానంగల్ ప్రాజక్టు

భారతీయులకు గర్వకారణమని శ్రీ ఢేబర్

నంగల్, జులై 23

శనివారంనాడు భాక్రానంగల్ సందర్శించిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు-ఎన్- ఢేబర్ అది చాల అద్భుతమైన ప్రయత్నమనీ భాక్రానంగల్ ప్రాజక్టునుచూసి ప్రతి భారతీయుడూ గర్వపడాలనీ అన్నారు.

అక్కడ జరుగుతున్న వివిధ పనులపట్ల కాంగ్రెసు అధ్యక్షుడు చాల శ్రద్ధకనబరిచారు.

శ్రీఢేబర్ వెంట పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరన్, ఇరిగేషన్ మరియు పవర్ మంత్రి శ్రీ షేర్‌సింగ్ ఉన్నారు.

ఆయన కోట్ల పవర్‌హౌస్‌నంగల్ డాంనుకూడ సందర్శించారు.

సికింద్రాబాద్ హరిజనశాలనీ అభివృద్ధి

సికింద్రాబాద్, జులై 23

సికింద్రాబాద్ మేయర్ శ్రీ ముకుందదాస్ మలానీ నిన్న ఉదయం భోలక్‌పూర్ హరిజనశాలనీలో పర్యటించి ఆప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచవలసిందిగా మునిసిపల్ ఉద్యోగులకు ఉత్తర్వు చేశారు.

అక్కడి కాలనీలో సుమారు 5 వేలమంది హరిజనులు నివసిస్తున్నారనీ, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలనీ లోగడ యెన్నో ప్రయత్నాలు జరిగినా యింకా యెంతో కృషిజరుగవలసిఉన్నది. దీనికి 2 లక్షల రూపాయలు అవసరం.

ఈ ప్రాంతంలోని ఆరోగ్య పరిస్థితుల అభివృద్ధికి సాధ్యమయినంత తొందరలో చేయవలసిన పనిని చేస్తానని మేయర్ వాగ్దానం చేశారు.

అస్సాంకు నిరంజన ప్రసాద్ బదిలీ

హైద్రాబాద్, జులై 23

సికింద్రాబాద్ ప్రాంతీయ బ్రిగేడియర్ నిరంజన్‌ప్రసాద్ నాగాపివత్తు సందర్భంగా అస్సాంకు బదిలీచేయబడినారు-

ఇ-ఎం-ఇ- కేంద్రానికి చెందిన కల్నల్ సి-ఎల్- బార్వే ఆయన గౌరవార్థం నిన్న విందుచేశారు.

రెండవ ప్రణాళికా కాలంలో నరకుల రవాణా

న్యూఢిల్లీ, జులై 23

ద్వితీయ ప్రణాళికా కాలంలో నరకుల రవాణా భారత రైల్వేలకు క్లిష్టమైన సమస్యగా పరిణమించగలదని కేంద్ర రైల్వే, రవాణా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇక్కడ జాతీయ రైల్వే వినియోగదార్ల సలహా సంఘ పనితీరు సమావేశాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

రైల్వే అవసరాలను గుర్తించి, ఏటేటా రైల్వే పథకాల పురోగతిని సమీక్షించి జాబితాను తగిన రీతిని నవరించడానికి ప్రణాళికా సమితి అంగీకరించడం ముదావహమనికూడా ఆయన అన్నారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో బ్రాడ్‌గేజి రైలు మార్గంలో 20 రైలు బస్సులు, మీటర్ గేజి రైలు మార్గంలో 20 రైలు బస్సులు కొత్తగా ప్రవేశపెట్టబడతాయనీ, ఇంతేగాక మరో రెండు వందల రైలు బళ్ళకు ఎక్కువగా పెట్టెలు తగిలించబడతాయనీ కూడా ఆయన అన్నారు.

వడేశ్యాంపేరెడు

గుబ్బా బుచ్చయ్యగారి

వెంకటేశం కమీషన్ ఏజంటు

పెరిఫోర్ నం. 4941

(కల్దారు రేట్లు)

హైద్రాబాద్ 23-7-1956

	12½ శేర్ల వల్లా ఒక్కంటికి	
నొడ్డువియ్యంలో॥	48-8-0	49-8-0
నంబర్లు కొ॥	51-8-0	52-8-0
సాంబర్లు కొ॥	59-8-0	61-2-0
నూకలు	36-0-0	40-4-0
వరంగల్ సాం॥కొ॥	60-0-0	63-0-0
కందులుపెద్దవి	44-0-0	45-8-0
కందులుచిన్నవి	40-0-0	41-0-0
మినుములు	55-0-0	56-0-0
లంకలు		
పెసగలు	42-0-0	42-8-0
శెల్లం	30-8-0	43-0-0
తెల్లజొన్నలు	45-0-0	50-0-0
పచ్చజొన్నలు	36-2-0	37-12-0
విరపకాయలు	160-0-0	230-0-0
కొడ్డుమిర్చి	150-0-0	180-0-0
వనుము	86-0-0	91-0-0
పెసళ్ళు	33-0-0	36-0-0
ఉల్లిగడ్డ కొత్తది	10-0-0	13-0-0
దింతవందు కొ॥	50-0-0	58-0-0
తనువులు	40-0-0	42-0-0
శెట్లనువ్వులు	90-0-0	115-0-0
ఇలాతిపబుకు (నం॥ 1. 3)		55-0-0
శోధన శక్కరి (నం॥ 1 3)		94-0-0
ఆముదాలు	50-8-0	51-0-0
పెద్దకందిపప్పు	58-0-0	59-0-0
చిన్నకందిపప్పు	54-0-0	55-0-0
తనరపప్పు	54-0-0	55-0-0
పెసరపప్పు	52-0-0	55-0-0
మినుపపప్పు	82-0-0	85-0-0
లంకపిండి	47-0-0	48-0-0
ధనియాలు	71-4-0	75-0-0
ఆవాలు		
పులువలు	23-0-0	23-4-0
12 శేర్ల మణుము		
అల్లం	5-0-0	6-8-0
యెల్లిగడ్డ	5-0-0	7-8-0
పల్కూనూనె		15-4-0
ఆలుగడ్డ	6-0-0	6 2-0
40 శేర్ల మణుము		
నెయ్యి	105-0-0	115-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

హార్జు

ప్రభుత్వాధికారుల అనుమతితో

నెం. 5-2-398- B. 11 అబ్దుల్లా రిసాలలో

ఒక విశాలమైన, రెండంతస్థుల బంగ్లా

30 జూలై 1956 సోమవారమునాడు- 5 గంటలకు

రిజిస్ట్రేషను- స్టాంపుఖర్చులు లేవు.

ఈ బంగ్లా హైద్రాబాదు నగరములో వ్యావహారిక ముఖ్య కేంద్రములగు మొఅజ్జంజాహీ మార్కెటు, ఉస్మాన్‌గంజు మధ్య గల ఉత్తమప్రదేశమున గలదు- ఇందు ఆధునిక జీవితావసరములన్నియు కలవు. వివరములకు హైద్రాబాదు సిటిక్రిమినల్ కోర్టువారితో సంప్రదింపుడు.

రఘురాంధావన్

ఆక్షనీర్స్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రత్యేక జాతర ఆకర్షణ.

ఎ. వి. ఎమ్. వారి

'నాగులచవితి'

[తెలుగు]

నటీ నటులు: ఎస్. జానకి, జమున, నాగేంద్రరావు.

చిత్రా టాకీస్ సికింద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులచే అద్భుతముగా పొగడబడిన చిత్రము.

న్యూ ఓరియంటల్ వారి

అరబ్-క-సౌదాగర్

(చివరి రెండు రీల్సు గేవాకలర్‌లో)

తా॥ శశికల, ప్రదీప్‌కుమార్, హీరాలాల్, సుందర్.

సంగీతము:- హేమంతకుమార్.

అశోక్ మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) హన్సా పిక్చర్స్ రిలీజ్.

22వ సంయుక్త వారం

ఏ. వి. యమ్. వారి

"భాయి-భాయి"

తారాగణం: అశోక్‌కుమార్, నిమ్మి, నిరూపరాయ్ కిషోర్‌కుమార్.

ప్రభాత్ హైద్రాబాదు. అజంతా సికింద్రాబాదు

Trupix. కర్నాటక ఫిలిమ్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

నగీనా ఫిలిమ్స్ వారి

"చార్‌మినార్"

తా॥ జబీన్, నసీర్ ఖాన్, భగవాన్, అంజలి, యస్. కె. ప్రాణ్.

స్టేట్ తాజ్‌మహల్ ప్యారమౌంట్

హైద్రాబాద్. మల్లేపల్లి. సికింద్రాబాద్.

మహేశ్వరీ పిక్చర్స్ విడుదల

(Trupix)



డిఫయన్సు బ్యాటరీలు తృప్తికరమైన పనికి గ్యారంటీ.

డిఫయన్సు ఆటోమొబైల్స్

హైద్రాబాద్, ఫోన్: 4780. సికింద్రాబాద్, ఫోన్: 6233.



సాఫీ దివ్యౌషధము!

హమదర్ద్ దవాఖాన వైద్యులు మేమంతా ఒక్కటి మంచిది సూచన శాస్త్రీయ పద్ధతులతో, స్వచ్ఛత మరియు ఆరోగ్యమును దృష్టి యందుంచుకు తయారు చేయబడుతుంది ఇంకే కారు, పాలిమెంగళ్ళ మిశ్రమం దేశమంతటి ఇది సూచక పద్ధతులు తయారు తయారు చేయబడలేదు నా ప్రతి అంగుళంలోపల చిత్రి శాస్త్రీయ మైన క్రమము నేర్పుతుంది పాత్రలోనికి ప్రవేశించిన తక్షణమే, చెడుపదార్థములను త్రోసి వేయుటకు కొంతమేరకు. చెడు రక్తమును శుద్ధపరచి. మెదడును శరీరములో ఉత్పత్తి, చైతన్యమును కలుగ చేయును.

సాఫీ

రక్తమును శుభ్రపరుచుటకు. దివ్యౌషధము

సాఫీ బాటల్ వెల కేవలము 1రు. మాత్రమే.

హమదర్ద్ దవాఖాన (ట్రస్ట్) డిల్లీ.

అహ్మద్ అండ్ కంపెని, డిస్ట్రిబ్యూటర్స్

హమదర్ద్ దవాఖాన (ట్రస్ట్) ట్రూపజారు హైదరాబాదు.

ఈ చిన్న కాయనుండి ఒక అద్భుతమైన విలువగల ఆహారము లభిస్తోంది

వేరుసెనగకాయ చూచుటకు చిన్నదైనా, అది సమృద్ధిగల ఆహారపు విలువను కొందియున్నది. దీని నూనె వంటకు వాడే సర్వశ్రేష్ఠమైన నూనెలో ఒకటి మరియు ప్రపంచమంతా దీనిని గొప్పగా తలుస్తారు. ఈ నూనె వాడుట వలన కలిగే లాభములు, అన్ని పాపులలోను అమ్మే ఒక సులభమైన వంటకు వాడే సాధనమగు వనస్పతిలో మీకు లభించును.

వనస్పతిలో వేరుసెనగ, నువ్వుల్ల నూనెలు కలవు. ఇది రుచిని బాగు చేయుటకు శుద్ధీకరింపబడి. తరువాత ప్రత్యేకమైన పద్ధతిలో మామూలు నూనెకంటె ఎంతో బాగుగా ఉండేలా చేయబడినవి. గోడుమ లేక బియ్యము కంటె రెట్టింపు శక్తిని వనస్పతి మీకు యిస్తుంది. మీ దృష్టిని రక్షించి, చర్మ రోగములు రాకుండా కాపాడి మరియు అంటు వ్యాధులు రాకుండా అడ్డుటలో సహకరించే విటమిను 'ఎ' దీనిలో కలదు.

వనస్పతి నాణ్యత ప్రభుత్వముచే పరీక్షింపబడి, ఎల్లప్పుడూ మీకు అసలైన సరకు లభించును.

వనస్పతి తయారుచేయువారు మీ మంచి ఎలా చూస్తారు

వనస్పతిలో నువ్వులంగూనె ఉండుటచే దానిని యితర ఆహార పదార్థములలో కల్తీ చేస్తే మీ స్థానిక అరోగ్య అధికారులు సులభముగ కనుగొంటారు.

కనుక వనస్పతి తయారుచేయువారు మీకు ఒకటోరకపు ఆహార పదార్థము యిచ్చుటయేకాక నిజాయితీ లేని వ్యాపారులనుండి మిమ్మల్ని ప్రభుత్వము రక్షించుటలో తోడ్పడతారు.



వనస్పతి కొంటే మీకు లాభమే

ఇది శుద్ధమైన శాక నూనెలనుండి తయారైనది

ఈ క్రింద గుర్తించిన కంపెనీలు తయారుచేసిన వనస్పతిని ఎల్లప్పుడూ కొనండి

అహ్మద్ అండ్ కంపెని లి.	గోల్డెన్ యారో
అహ్మద్ తయబ్‌భాయి	ఉమా
బి. కిషోర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	అమర్
బర్డ్ సీనియాలిక్ కం. (ఇండియా) ప్రైవేట్ లి.	టి. టి.
లక్ష్మీ కోక్ ఫుడ్ ప్రోడక్ట్స్	అశోకా
మహి వెజిటబుల్ ప్రోడక్ట్స్	గోపాల్
కలియవార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	—
కమల ప్రోడక్ట్స్ లిమిటెడ్	కమల
ఇండియా స్టార్ మిల్స్ కంపెని లి.	స్టార్ క్వాలిటి
జనరల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్	అడుల్
కె. సి. ఎస్. వనస్పతి మ్యాన్యుఫాక్చరింగ్ కంపెని	వనమాల
రాజా ఆయిల్ మిల్స్ కంపెని లి.	రాజా
కింగ్‌ఫిషర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్	కింగ్‌ఫిషర్
కోలంపూర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	వనమాల
ప్రభుత్వపు తయారుచేయు ప్రైవేట్ సంస్థ	టి. టి.
కిరాన్ ఆయిల్ ఇండస్ట్రీస్	వనసర
కిరాన్ స్వదేశీ వనస్పతి	స్వదేశి
కిరణ వనస్పతి ప్రోడక్ట్స్ లి.	రేడియో
కాలనగర్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	ప్రిన్స్
మార్షల్ & కంపెనీ ఆయిల్స్ కం. ప్రైవేట్ లి.	ప్రైడ్
మెట్రోపాలిటన్ & ఇండియా మిల్స్ కం.	బాదుషా
మైసూర్ వెజిటబుల్ ఆయిల్ ప్రో. లి.	నాయుడి
మోడ్రన్ వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	తులసి
మోహన్ మ్యాన్యుఫాక్చరింగ్ కం.	కోహినూర్
రోహిణి మిల్స్ లిమిటెడ్	హిందుస్థాన్
వెజిటబుల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్	ప్రిన్స్
వెజిటబుల్ విండింగ్ మిల్స్ కంపెని లి.	తెలంగి
వెస్టర్న్ ఇండియా వెజిటబుల్ ప్రోడక్ట్స్ లి.	వెస్టర్న్
వెస్టర్న్ ఆయిల్ మిల్స్ కంపెని లిమిటెడ్	గ్రేస్
వ్యాలూస్ వనస్పతి ప్రోడక్ట్స్ లిమిటెడ్	వ్యాలూస్
వోర్న్ వైల్ ఫుడ్ ప్రోడక్ట్ కంపెని లి.	లయన్
హిందుస్థాన్ వెజిటబుల్ కార్పొరేషన్ లి.	బాదుషా
హిందుస్థాన్ వనస్పతి మ్యాన్యుఫాక్చరింగ్ కం. ప్రైవేట్ లి.	స్వాన్

వనస్పతి మ్యాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాయొక్క సభ్యులు

ప్యారడైజ్ సికింద్రాబాదులో

50 వ రోజుకు జయించుకు పోవుచున్నది.

మీ కుటుంబములతో నేడే చూడుడు.

రాజ్యం పిక్చర్స్ వారి

'హరిశ్చంద్ర' [తెలుగు]

తా॥ లక్ష్మీరాజ్యం, రంగారావు, రేలంగి, సూరిబాబు, సూర్యకాంతం, కుచలకుమారి.

దర్శకత్వం:- జంపన. నిర్మాతలు:- శ్రీమతి రాజ్యం.

సంగీతము:- దక్షిణామూర్తి. నృత్యములు:- కుచలకుమారి. రాజసులోచన.

సాగర్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

మార్కండేయ వరంగల్.

(Cima) [ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.]

...ఖముకు రాక

కవిరాజ్ పండిత్, దుర్గాదత్త శర్మవైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత గాంచినది కనిపెట్టిన వారు.

నవరత్నకల్ప

హైద్రాబాదు వచ్చెదరు.

హైద్రాబాదు నందు ప్రతి నెల 29 వ తేదీ

హోటల్ కమల్ హోటల్ కింగ్‌కోఠీరోడు, ఫోన్: 5591

సంప్రదించు వేళలు:

ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటల వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమముతప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్నకల్ప" వాడండి:

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినవి.

స్త్రీ శాస్త్రులకు నిర్మూలనమునకు:- గుండ బిళ్ళ హిస్టీరియా-

నరములబలహీనత్వము ఉబ్బసము, అతిమూత్రవ్యాధి, అతిమరుపు, తెత్తరు చెడిపోవుట, అజీర్ణవ్యాధి, మొలలు, పోదకాళ్ళు.

ఈ మందును ఉపయోగించండి నుస్థిరి ఆరోగ్యమును పొందుటకు ఇది ఒకటే మందు.

అన్ని కొట్టులు అడ్రసులకు, మరియు ఉచితలిటరేచరుకు వ్రాయండి.

Navaratna Kalpa pharmacy Julhandur city (Ind)

గ్యారంటీ: నవరత్న:

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

బుధవారం, జులై 25

—:o:—

ఉ॥ 6-50 *సుప్రభాత్ (రా), 7-00 (తె- వా); 7-15 కార్యక్రమ వివరణ, డి- పార్వతి సంగీతజ్ఞానము ధన్యాసి (ఆది); త్యాగరాజ, సుఖరామ్యాలో- కానడ (ఆది) త్యాగరాజ, ఇంతికిరానిచ్చెనా- సురటి (చాపు) క్షేత్రయ్య, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15హిం-వా; 8-30 ఖయాల్, 9-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 వాద్యగాన్ (రికా), 12-50 మ-వా, 1-00 సురుచిసంగీత్ (రికా), 1-10 గానమంజరి (రికా), 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి

3-45 పాఠశాలల బ్రాడ్‌కాస్టు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 వి- రామమూర్తి: గీతావళి; 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 కర్ణాటక సంగీతపాఠం, 6-00కన్నడ కార్యక్రమము, 6-30 గ్రామసీమ సంగీతకార్యక్రమంనృత్యము, జానపద మూలంజానపదసాహితిపూజాంపల్లి, 7-00తె-వా, 7-15 గ్రామసీమపూచంపల్లినుంచికార్యక్రమం(2వ భాగం) 7-30 సంస్కృత నాటకము సందలి హాస్యరసము: సుద్రకవిరచిత'మృచ్ఛకటిక' ప్రసంగము (హిందీ) ఖంకిరావు దేశ్‌పాండే, 7-45 గీతావళి (ఎ-రి), 8-00 పువ్వులోతేని నాటిక (సుదాసునుండిరికి), 8-30జాతీయ కార్యక్రమం (ఢిల్లీనుండిరికి) 8-50 వి- రామమూర్తి: గీతావళి, 8-55 నేటి పార్లమెంట్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 డి- పార్వతి కాలగోపాల-భైరవి (ఆది) దీక్షితర్ పరాకేల-కేదారగౌళ (ఆది) శ్యామశాస్త్రి, చందన చర్చిత-రాగమాలిక (ఆది)జయదేవ,10-00 అమీర్ ఖాన్: హిందూస్థానీ సంగీతం (పూంజాయి నుండి రికి), 11-00 ప్రసారసమాప్తి.

గ్రామ వార్తలు

ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం

మహబూబ్‌నగరము, జులై 19

అప్పన్నపల్లి (గార్లపహాడ్) గ్రామం మహబూబ్‌నగరం తాలూకాలో నూతన భవనంలో ప్రాథమిక పాఠశాలకు శ్రీ పి. హన్మంతరావు గారు (డిప్యూటీ మినిస్టర్) ప్రారంభోత్సవము చేసిరి. ఈ భవనము కొరకు గ్రామస్థులు మొత్తం ఖర్చులో మూడవ భాగం విరాళరూపంగాను శ్రమదాన రూపంగాను ఇచ్చిరి. పచ్చని మామిడి తోరణముకట్టి ఉపన్యాసకులు భవనమునకు ప్రారంభోత్సవము జరిపిరి.

ఈ సందర్భంలో శ్రీ పి హన్మంతరావుగారు మాట్లాడుతు ప్రజల సహకారములేనిది ఎట్టిపని జరుగజాలదు. కేవలం భవనం కట్టినంత మాత్రాన ప్రజల బాధ్యత నెరవేరదు. విద్యార్థుల సంఖ్యను పెంచుటతోపాటు ఉపాధ్యాయులు తమ శ్రద్ధతో భావి పౌరులను సిద్ధముచేయు దృక్పథమును మనసునందుంచుకొని విద్యార్థులకు తమ శిక్షణ ఇవ్వవలయునని. భవనం విస్తీర్ణం చేయడానికి ఇంకా ధన సహాయము చేస్తానని గ్రామస్థులకు వాగ్దానము చేసిరి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. సిద్దివింగప్పగారు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి రాంరావు వకీలుగారు శ్రీ ఏమూరి చిన్నప్ప గారు శ్రీ భీమసేనరావు మొదలగు ప్రముఖులు భూదాన కార్యకర్తలు ప్రభుత్వాధికారులుకూడా ఈ ఉత్సవములో పాల్గొనిరి. యస్-యస్-ఆర్ గ్రంథాలయ అధ్యక్షులు గ్రామ ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులునగు శ్రీ బి. రాఘవేంద్రరావుగారు ఈ పాఠశాల నిర్మాణములో చాలశ్రద్ధ వహించిరి. తమ కమిటీ తరపున అతిథులకు భవనము కట్టిన గ్రామీణులకు అభినందనాలు తెల్పిరి. అల్పాహార విందు పిల్లలకు మిఠాయి పంపిణీతో ఈ ఉత్సవ కార్యక్రమము ముగిసినది.

వరంగల్ జిల్లా గీత సంఘ కార్యకర్తల సమావేశం

వరంగల్, జులై 21

ఈ మధ్య హుజూరాబాద్ సందర్భములో పై సమావేశం హన్మకొండలో ఏర్పాటుచేయబడినది. సమావేశానికి అన్ని తాలూకాలనుండి కార్యకర్తలు, గీత కార్మికులు (200) మంది వచ్చారు. రాష్ట్ర నాయకులు శ్రీ బి. ధర్మభిక్షం, ఎం. ఎల్. ఏ. హుజురయ్యగారు- శ్రీ ధర్మభిక్షం మాట్లాడుతూ ప్రభుత్వం తేబోతున్న మద్యపాన నిషేధాన్ని తీవ్రంగా ఖండించారు. వచ్చే జనరల్ ఎన్నికల తరువాత ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలుజరుపజాస్తున్నదని తెలియజేశారు. గీత పారిశ్రామికులకు ప్రత్యామ్నాయ వృత్తి కల్పించనిదే ఈ నిషేధాన్ని తీసుకరాగూడదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇది వరకున్న నిరుద్యోగసమస్యకే పరిష్కరించలేని నేటి ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలుజరిపి 14 లక్షల గీత కార్మికులకు వృత్తి కల్పిస్తారనే నమ్మకం కూడ లేదని స్పష్టపరిచారు. ఒకవేళ ప్రభుత్వం మద్యనిషేధాన్ని పేరేవృత్తి పారిశ్రామికులకు కల్పించకుండా అమలు జరిపితే గీత కార్మికులు నిషేధానికి వ్యతిరేకంగా పోరాడవలసి యుంటుందని తెలియపరిచారు. అనంతరం ఈ క్రింది జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు నంన రామయ్య, కార్యదర్శి మాదర్ల జగన్నాథం, సహాయ కార్యదర్శి: డి. నారయ్యగౌడ్.

(కార్యవర్గ సభ్యులు)

1. బొమ్మగాని నారాయణ, వరంగల్ 2. బిర్రసాయిలు (" ") 3. మండరాజన్న (పెంబర్తి) 4. గొడిశాల మొగులయ్య (జనగాం), 5. సి. బుల్లయ్య (మానుకోట) 6. యం. బి. స్వామిగౌడు [పర్కాల్ తాలూకా కేసముద్రం], 7. తిరుపతయ్య [" "] 8. కోయిల వెంకటయ్య (జాకాల్) 9. దొంతి కొమురయ్య [" "]

ఆయుర్వేద వైద్యుల సమావేశం

ఖమ్మం, జులై 21

ఖమ్మంజిల్లాలో వివిధప్రాంతాల నుంచి వచ్చిన ఆయుర్వేదవైద్యుల సమావేశం ఖమ్మంలో 15 వ తారీఖున జరిగింది. వైద్యవిద్వాన్ శ్రీ వి. సీతారామరావుగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఖమ్మం, మధిర, యిల్లెందు, బూర్గంపాడు, గార్ల మొదలైన తాలూకాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ జిల్లాలో ఆయుర్వేద వైద్యాభివృద్ధికి, ఆయుర్వేదవైద్యుల సౌకర్యాలకు అనుగుణంచి ఈసమావేశంలో చర్చించబడింది. ఈ క్రింది జిల్లా కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: వైద్యవిద్వాన్ శ్రీ వి. సీతారామరావుగారు, ఉపాధ్యక్షులుగా శ్రీ జి. లక్ష్మీనారాయణ బి. ఏ. కార్యదర్శి, ఆయుర్వేద విశారద. శ్రీ పి. జి. వెంకటాచార్యులు, సహాయ కార్యదర్శి హకీం, వి. నాగభూషణం, కోశాధిపతి, విచక్రధరరావుగారు, సభ్యులుగా శ్రీయుతులు ఆర్. కాశీరాజు, ఆర్. ఆనందం, యస్. యల్లయ్య, పి. గోపాలాచారి, వెంకటనరసింహాచారి, డాక్టర్ యస్. సుబ్బారావు మొదలైనవారు ఎన్నుకోబడ్డారు. శ్రీ వెంకటాచారిగారి కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

కవి సన్మానము

వేంనూరు, జులై 18

10-7-56 తేదీ వేంనూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ జీర్ణోద్ధరణ మహోత్సవాలలో శ్రీ కలకొడిమెం రామబ్రహ్మంగారి చేత 8 వ తేదీన పురాణ కాలక్షేపము-తిరుపూరు వాస్తవ్యులు వి. నరసింహం గారి చేత 9-10 తేదీలలో హరికథా కథనములు జరుపబడినవి. 10 తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రసిద్ధ కవులు శ్రీ చెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రి గారికి జరీ పరిగంచుఖద్దరు వస్త్రాలు సుగంధ చందన తాంబూలాలతో ఘనంగా సత్కారము జరిగినది. ఈ సమావేశానికి శ్రీ పి. వాసుదేవరావు బి. ఏ. ఎల్ ఎల్. బి గారు అధ్యక్షత వహించారు. సన్మాన కర్తలు, ధర్మ కర్తలు అయిన శ్రీ అల్వాల వేంకట కృష్ణారావుగారి వందన సమర్పణతో ఉత్సవ సభలు ఘనంగా ముగిసినవి.

కన్నవీ-విన్నవీ

'ముద్దసాని'

సమర్థుడైన ఒక వ్యక్తి కొందరిని అన్ని సమయాల్లోనూ, అందరిని కొన్ని సమయాల్లోనూ మోసగించి మసిబూయగలడేమో కాని అందరిని ఎల్లప్పుడూ మోసగించజాలడనుప్రసిద్ధవాక్యార్థాన్ని ఎరుగని వారరుదే! ఈనాటి సోవియట్ పాలకవర్గాధినేతలందరూ దచ్చి స్వర్గానఉన్న స్టాలిన్‌ను త్రాగుబోతనీ, కూరుడనీ, పిచ్చిమడనీ, జారుడనీ, ఎన్ని విధాలుగా నిరూపింప ప్రయత్నించినప్పుడు అది నమ్మవారరుదేనన్న విషయం లోకవిదితమే. లోకం మాట అటుంచి స్వయం కమ్యూనిస్టులే తమ అధినేతల బోడి వాదాలతో విభేదించడం లేదు. ఇటీవల భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశమై ఒక తీర్మానంలో "రష్యాలోజరిగిన పౌర పాట్లన్నింటికీ ఒకే వ్యక్తిని బాధ్యునిగాచేసి నిందించడం మార్క్సిస్టు- లెనినిస్టు సూత్రాలపై ఆధారపడిన వాస్తవిక చారిత్రక పరిశీలన అనిపించుకోజాలదని" పేర్కొంది. స్టాలిన్ హయాంలో అనని పన్నిహితవర్గంలో ఒకడుగా రాణించి ప్రసిద్ధిగాంచిన కృశ్చేవ్ మాత్రం స్టాలిన్ నియంతృత్వ విధానాలను ఖండించి స్టాలిన్‌వ్యక్తిత్వాన్ని పోటెంచడానికి మెరమెచ్చులైనా సహకారసానుభూతులను చూపలేదంటే ఎవరు విశ్వసిస్తారు. స్టాలిన్ ఎంతటి నియంతరైనా, ఎట్టి క్రూరహింసాకాండకు కారణభూతుడైనా అతనికి అండదండలు గానుండి, జో హుకుములను పాలించెడు అనుయాయివర్గం లేనిమినహా అతడుచేయగలిగేదేముంటుంది? ఇంతకీ స్టాలిన్‌పై ఇన్ని అభాంగాలు వేసి 'నంగనాచి'లా తయారైన కృశ్చేవ్" గుట్టు పెరుమాళ్ళెరుక" కాని స్టాలిన్ అంత్య దశలో అతని మంత్రివర్గంలో కృశ్చేవ్‌కు గల స్థానాన్ని, ఈనాడు కృశ్చేవ్ ఆక్రమించిన స్థానాన్ని పరిశీలిస్తే మనం ఆనాటి కృశ్చేవ్‌తో ఈనాటి కృశ్చేవ్‌కుగల తారతమ్యాన్ని గమనించక తప్పదు. 1953 సంవత్సరం స్టాలిన్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగాను, ప్రధాన మంత్రిగాను, పోలీసుశాఖామాత్యుడుగాను వ్యవహరించాడు. అప్పుడు కృశ్చేవ్ కేవలం వ్యవసాయశాఖామంత్రిగానే ఉన్నాడు. స్టాలిన్ కాలంచేసిన అనంతరం కృశ్చేవ్ పార్టీ కార్యదర్శిగాను, వ్యవసాయ మంత్రిగాను రూపొందినాడు- మరి ఈనాడదే కృశ్చేవ్ పార్టీ కార్యదర్శిగాను, పోలీసుశాఖామాత్యుడుగాను, వ్యవసాయ శాఖామాత్యుడుగాను వ్యవహరిస్తున్నాడు- స్టాలిన్ నియంత గతించిన అనంతరం పోటా నియంతగా ఈనాడు సోవియట్ దేశంలో 'రంగు మార్చి' దలామణి అవుతున్న దీన దొక్కడేనా, అతనికి మంత్రివర్గంలోను, కమ్యూనిస్టుపార్టీలోను గల ప్రాధాన్యము వల్ల గోదరిస్తుంది-

ఇంతకీ మనమెం తడవ కమ్యూనిస్టు పార్టీ విధానాలను, ప్రభుత్వ పద్ధతులనూ తిలకిస్తే మనకొక్క విషయం స్పష్టపడుతుంది- కమ్యూనిస్టు రాజ్యంలో ప్రతివక్షాలకు, వాటి ఖండనముండనాది విధానాలకు తావులేదు- అందుకే కమ్యూనిస్టు ప్రభుత్వ విధానాలు నియంతృత్వ విధానాలకు నన్నిహితంగా ఉంటవిగాని ప్రజాస్వామ్య పద్ధతులకు చేరువగా నుండవు- అయినప్పుడు కమ్యూనిస్టు ప్రభుత్వాధినేతలకు సహజంగా నియంతృత్వ పోకడలపై, వైముఖ్యక్తికత్వాలపై మోజు అధికంగా ఉంటుండడంలో విప్రతిపత్తి యుండదు-

X X X X

పంచేంద్రియాలు సక్రమంగా పనిచేస్తున్నట్టిమానవుడెవడూమామూలుగా వాటిని ఉపయోగించుకొనకుండా ఉండడు- అయినా ఈలోకములో నక్కజిత్తుల చేష్టల కలవాటుపడ్డ కొందరువిత్తులు కొందరు, లోకం దృష్టికి హితములుగాతోచినా, తమకు కటువుగా వినిపించెడు మాటలను విడరు, వ్రాతలను చదువరు; అంతేకాదు- వారుప్రకన్నవీ విన్నవీ అహితములని స్ఫురిస్తే వారుయథార్థములనుకొన్న విషయాలనైనా లోకానికి చెప్పుటకు సాహసించరు-అయినా వారు తమ ఆచరణ విధానానికి మాత్రం ఎంతమాత్రం లోపం రానీయరు- లోకం పోకడలతో సహకరించక, భిన్నంది కృతిగను బహిరాధక మౌన వ్రతధారణులగు మహానుభావులు అరుదే అనుకొండి. ఎక్కడయినా అలాంటి వారుంటే మేము న్నామని ప్రత్యేకంగా చాటుకోవలసిన పనిలేదు ఉండడు- పూవు ఉన్నట్టు దాని నంటిపెట్టుకున్న తావి ఎలా ఋజువు చేస్తుందో, పైకెంబర విత్తులున్నట్టు వారి స్వయంకృత వింత చేష్టలే అట్టి వ్యక్తుల అస్తిత్వాన్ని తెలపరుస్తుంటవి-

ఇంతకీ చెప్పనున్న విషయాన్ని వెనక్కునెట్టిచెప్పనున్న వ్యక్తిపై, ఏదో చెప్పుకువచ్చాను- ఈ మధ్య మాస్ కమ్యూనికేషన్ అధికారి తెలుగు డిజిటల్‌ను, సారస్వత చేత్తల రచనల ప్రచురణలయందు మార్పుదని వింటున్నాం- ఆనాడు నాగార్జున సాగర శంకుస్థాపన మహోత్సవ సందర్భంలో తెలుగు డివిజన్‌తో విలాంటి సంబంధంలేని కథా వస్తువుగల పొత్తమును సర్కారీ డబ్బాతో ప్రచురించడమే గాక విక్రయ బాధ్యతను కూడా కొంతవరకు తమ భుజస్కంధాల పైనే వేసుకున్నారని విన్నాం- ఈనాడే దోజానపద సాహిత్యంపై వ్రాయబడిన 'ఫోక్‌సిన్'ను మాస్‌కమ్యూనికేషన్ డివిజన్ వక్షాన ప్రచురించాలని శ్రీ కాశీపతిగారి కండ్లు పైనారని వింటున్నాం. పై 'ఫోక్‌సిన్' ప్రచురణకు కాగల ఖర్చు మంజూరీకొరకు పైనాన్సు శాఖకొక విజ్ఞాపన బిల్లు కూడ చేరిందని వినికిడి

సాధారణంగా సాహితీచేత్తల మనుపించుకొను ప్రజాబంధువులు సంతరించు పుస్తకాలను విసాహితీ సంస్థలో ప్రచురించడం జరుగుతుందే గాని ప్రభుత్వ సమాచారంలాంటి శాఖలు అట్టి బాధ్యతను వహించవు. పైవిషయాలు ప్రాణేది పాత్రికేయులే గదా అని విని అలవాటు ప్రకారం శ్రీ కాశీపతి కన్నుమూసుకుంటారు. ఇక పోతే ప్రభుత్వం అంతకూ పట్టించుకోదు. అయినప్పుడు ఈ విషయాలను గురించి ఆవేదన పడేది సామాన్య ప్రజానీకమే కదా! అయినా వాళ్లమొర ఎవ్వరికి తెలిస్తారు?

పార్టీనుండి ఫార్వర్డ్ బహిష్కరణ

బియన్నా, జులై 23

మాజీ హంగేరియన్ మంత్రి జనరల్ మిహోలీ ఫార్వర్డ్ కమ్యూనిస్టు పార్టీనుండి బహిష్కరించబడినట్లు బుడాపెస్టు రేడియో నేడు ప్రకటించినది.

మిహోలీ ఫార్వర్డ్ ఎన్నో అవకతవక పనులు చేసినట్లు కేంద్ర కమిటీ ఆమోదించిన ఒక తీర్మానాన్ని రేడియో పేర్కొన్నది.

డ్రైయినేజి పనివారల సంఘం

హైద్రాబాద్, జులై 23

డ్రైయినేజి పనివారల సంఘ వార్షిక సమావేశంలో శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు.

ఉపాధ్యక్షులుగా అమర్నాథ్ బర్మన్, అబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ. వి. వెంకటస్వామి, సహాయ కార్యదర్శులుగా జాల్‌రెడ్డి, ఎం. వి. రసూల్ పి. ఎల్. మల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కె. యెల్లయ్య, కె. పోచయ్య, కోశాధిపతిగా వెంకయ్య, కార్యాలయకార్యదర్శిగా నీ నరసింహ ఎన్నుకోబడినారు

21 గురు సభ్యులుగల కార్యవర్గం కూడ ఎన్నుకోబడింది.

పనిచేయండి తొలగించిన వారిని తిరిగి చేర్చుకోవాలనీ యూనియన్ కనీస వేతనాల సంఘ సిఫారస్సులన్ని అమలు జరపాలని ఈ సమావేశం తీర్మానించింది.

వయోజన రాత్రిపాఠశాల

హైద్రాబాద్, జులై 22

వయోజనులలో నిరక్షరాస్యతను నిర్మూలించే ఉద్యమ సందర్భంలో దబీర్‌పూర ప్రాంతంలోని కొందరు ప్రముఖులు ఆగస్టు 1 నుండి ఒక వయోజన రాత్రి పాఠశాలను నిర్వహించడానికి నిర్ణయించారు. తెలుగు హిందీ, ఇంగ్లీషు, ఉర్దూలలో యిందు ఉచితంగా బోధనజరుగుతుంది.

వెండి, బంగారు ధరలు

సమర్పణ: పి. సత్యనారాయణ, చంద్రయ్య దుకాణం, సిద్దంబర్ బజార్

సికింద్రాబాద్ నం. 4890.

హైద్రాబాద్, జులై 23

బంగారం	10- 4-0	
ఆభరణ	100-12-0	
నవరసు	67- 0-0	
వెండి	100 తూ॥	170-0-0
బిల్లర	తూ॥ 1॥	1-11-9

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు

ఖమ్మం, జులై 21

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు కార్యవర్గ సభ్యులు, ఖమ్మంజిల్లా ఆయుర్వేద సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ పి. టి. వెంకటాచార్యులు. ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద మండలి నలహాసంఘ సభ్యులు శ్రీ జి. సుబ్బారావుగారు ఇక్కడికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు వచ్చినప్పుడు దర్శించి, ఒక మెమోరాండం సమర్పించారు. అందులో, ఖమ్మం జిల్లాలో క్రొత్తగా ఏర్పాటు చేయబోవు సంస్కృత ఓరియంటల్ పాఠశాలలో ఆయుర్వేద మును కూడా "విధ్యుక్తంగా" ప్రవేశపెట్టే ఏర్పాటు చేయాలని అభ్యర్థించుట జరిగింది.

యిప్పటికి అయిదు, ఆరు సంవత్సరాలనుంచి, ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తువారి "వైద్య విద్వాన్" పరీక్షల కేంద్రాన్ని ఖమ్మంలో నెలకొల్పి, అనేకమంది వైద్యులకు నడుపాయాలు కలుగజేసి, ఆయుర్వేద వైద్యాభివృద్ధికై ఆయుర్వేద విశారద శ్రీ పి. టి. వెంకటాచారిగారు కృషిచేస్తున్నారు. కాబట్టి ఈ పై పరీక్షలను యికముందు ఈ పాఠశాల పాఠ్య ప్రణాళికలోచేర్చి, విధ్యుక్తంగా ప్రవేశపెట్టాలని ముఖ్యంగా ఈ మెమోరాండంలో కోరడం జరిగింది.

ఆంధ్ర ప్రభుత్వోద్యోగుల అభ్యర్థనలు

కర్నూలు, జులై 22

ఆంధ్రరాష్ట్ర నాన్‌గజిటెడ్ ప్రభుత్వోద్యోగులసంఘ కార్యవర్గ రెండు రోజుల సమావేశం నేడిచ్చట ముగిసింది. రాష్ట్రాల పునర్విభజనం జరిగిన తరువాత యిక్కడి ఎ. జి. ఓ. లకు ఆంధ్ర లేక హైద్రాబాద్ వేతనాలలో ఏవి ఎక్కువ ఉంటే అవి యివ్వాలనీ, అలవెన్సులు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు యిచ్చేవిధంగా యివ్వాలనీ కార్యవర్గం అభ్యర్థించినది.

ఆంధ్ర, హైద్రాబాద్‌లోని ఉద్యోగపరిస్థితుల్ని పరిశీలించడానికి కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించినది.

వర్కింగ్ జర్నలిస్టుల చట్టం

మేనేజిమెంటు వారికి కూడ వర్తింపజేయాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 23

హైద్రాబాద్ రాష్ట్రంలోని దక్కన్ క్రానికల్, డైలీ న్యూస్, డైలీ మిలాప్, పయం, గోల్కొండ పత్రిక, ఆంధ్ర జనత, నిజాంగజిట్, నియానల్, అంగారె, హిందీమిలాప్ పత్రికల మేనేజరియల్ శాఖ పనివారలు కేంద్ర ప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రికి ఒకమెమోరాండంను సమర్పిస్తూ పత్రికలలోని మేనేజరియల్ ఉద్యోగులకు కూడ వర్కింగ్ జర్నలిస్టుల చట్టం క్రిందకు తేవాలని కోరారు.

వర్కింగ్ జర్నలిస్టుల సర్వీసువరిస్థితుల్ని మేనేజిమెంటల్ ఉద్యోగులకు కూడ వర్తింపజేయాలని వారు కోరారు.

—...

లాలాగుడి బజారు

శ్రీ రవీంద్రనాథ్ గ్రంథాలయం

హైదరాబాదు, జులై 23

లాలాగుడి బజారులో శ్రీ జె. గండయ్యగారి అధ్యక్షతన గత ఆదివారము జులై 22వ తేదీన శ్రీ రవీంద్రనాథ్ గ్రంథాలయమునకు ఈ క్రింది కార్యవర్గము ఎన్నుకొనబడినది.

అధ్యక్షులు శ్రీ జక్కా పురంలక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ మక్కా- యాదగిరి, ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీపతి రాజలింగం, సహాయ కార్యదర్శి శ్రీ బి. చిత్తారి, కోశాధిపతి శ్రీ లోట శేఖర్ రావు-

కార్యవర్గ సభ్యులు:- శ్రీయుతులు ఆకుల ఈశ్వరయ్య, నాంపల్లి యెల్లయ్య, తిరుపతిరావు, సోమవీరయ్య, మదనపత్తయ్య, చింతామణి లక్ష్మణ్‌రావు, నలేంద్ర వెంకయ్య, టి. బాబులాలు, వట్టిపల్లి బాలయ్య, ఉప్పులవల్లి బాలయ్య, బూమయ్య, నుంకు బాలరాజు, భండారి కొండల్.

పక్షవాతములకు
బామ్మ జితేంద్ర పరాలసిస్ స్పెషలిస్టు
నెల్లూరు
బోసు రోడ్డు తెనాలి ★ కార్టర్ రోడ్డు మదనపల్లి

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

కావలెను

హైద్రాబాదు రాష్ట్రములో కొత్తగూడెం మరియు వెల్లంపల్లి గ్రామములలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో అసిస్టెంట్ ఇంజినీర్ల పదవులకుగాను గుర్తింపబడిన విశ్వవిద్యాలయము లేక సంస్థనుండి గెలుపొందిన పట్టభద్రులనుండి గాని లేక డిప్లమా హోల్డర్లనుండి గాని దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. పదవులు ఈ క్రింది గ్రేడులో ఉండును.

(i) పట్టభద్రులు

(ఎ) బి. జి. రు. 250-25-525 ఉపరిభాగపనికొరకు.

(బి) బి. జి. రు. 300-25-575 భూమిలోపల పనికొరకు (గనులలోపల)

(ii) డిప్లమా హోల్డర్లకు:

(ఎ) బి. జి. రు. 170-13-300. ఉపరిభాగ పనికొరకు.

(బి) బి. జి. రు. 193 13-300-12 1/2 325. భూమిలోపల పనికొరకు.

వేతనము గాక పై పదవులకు కరువుభత్యము, ప్రావిడెంట్ ఫండ్, బోనస్, కలవు సౌకర్యములు, దవాఖానలో వైద్యసౌకర్యము, ఇవన్నియు దఫదఫాలుగా అందులోకి వచ్చే కంపెనీకూలు ననుసరించి యుండును. వసతులు లేకగృహము అవకాశము లేకపోవుట ఇవ్వబడును.

3. నియుక్తులైన అభ్యర్థులు వైద్యశాస్త్రపరీక్షలు అర్హులని (తగినవారని) పరీక్షించినవి. ఒక సంవత్సరము కాంట్రాక్టుగా పనిచేయవలెను. అటుపిమ్మట తృప్తికరమైన వృత్తాంతములు వచ్చినతరువాత ఖాయము చేయబడును. ఇరువైపుల వారికి ఒక నెల నోటీసుతో పనులు విరమించుకొనవచ్చును. సంవత్సరాంతమున ఇన్క్రిమెంట్లు (హెచ్చువేతనము) నిర్వహించు పనితీరు యైమై వచ్చే కృషి సంతృప్తికరమైన రిపోర్టుల ననుసరించియుండును.

యోగ్యతలు, వయస్సు నిర్ధారణ, యోగ్యతాపత్రముల నకళ్ళు జతపరచి దరఖాస్తులు ఈ క్రింది అడ్రసుకు 1956 సం॥ ఆగస్టు 20 వ తేదీకు లోపల అందచేయవలెను.

కార్యదర్శులు

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

మెహర్ మంజిల్, ఖైరతాబాద్ టపా ఖాన.

హైద్రాబాదు-(ద)

AMAL.

Edited printed Published by N. Narotham Redd M.A at the Golkonda Publication Ltd Hyderabad

మహంకాళి జాతరకు గొప్ప ఆకర్షణ

మహంకాళి జాతరకొరకు ప్రత్యేక మార్నింగ్ ఆటలు.
మ్యాటినీల సమయములు మా ఖాతాదారులు గమనించెదరని తలచుచున్నాము.

15 వ సంయుక్త వారం.

లక్ష్మీ ప్రొడక్షన్సు వారి

ఇలవేలుపు

ఒకే పర్యాయము:

రాజేశ్వర్ రహత్ & కమల్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

రాజేశ్వర్ సికింద్రాబాద్ లో

ప్రత్యేక ఆటల సమయములు.

27-7-56: 4 ఆటలు. ఉదయపు ఆట 10-0 గం॥ మ్యాటిని సా॥ 1-45 గం॥ మొదటి ఆట 5-45 గం॥ రెండవ ఆట 9 45 గం॥

28-7-56 " " " "

29-7-56 5 ఆటలు. " " "

(అర్ధరాత్రి) ఆట 1-0 గం॥)

30 7-56 4 ఆటలు. " " "

Cinna (పూర్ణా రిలీజ్.)

గురువారము (26--7--56) న గొప్ప విడుదల.

మహంకాళి జాతరకు ప్రత్యేక ఆకర్షణ.

జ్యూపిటర్ వారి 'ఉమాసుందరి'

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, వి. నాగయ్య, రేలంగి, వంగర, చేకేటి, నాగేశ్వరరావు, కన్నాంబ, బాలసరస్వతి.

నిర్మాతకులు:- యం. సోమసుందరం.

దర్శకత్వం:- పి పుల్లయ్య. సంగీతము:- జి. ఆశ్వత్థామ.

సాగర్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.

Trupix ఫ్రియా విడుదల.